ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు(అడ్వర్టైస్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.

Publisher & Editior:9391690609,office:7893003409

aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

శధరణిపోతే దళారి దందా కాంగ్రెస్ పార్టీ వస్తే ధరణిని

www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 241 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

## చంద్రయాన్-4కి ఇస్రో సన్నద్ధం!




12లో

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ధరణిపోతే దళారి దందా

-మళ్లీ పాత కథే.. అదే పైరవీలు.. లంచాలు
-మనల్ని నిండాముంచింది కాంగ్రెస్సే
-ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తారట
-రైతుబంధు, రైతుబీమా ఎట్ల రావాలె?
-మనకు నిధుల కోతపెడుతున్న బీజేపీ
-ఆ పార్టీలకు ఓటెందుకు వేయాలి?
-తెలంగాణ కోసం పుట్టిందే బీఆర్ఎస్
-తొమ్మిదిన్నరేండ్లలో గుణాత్మక మార్పు
-త్వరలో నల్లాల ద్వారా 24 గంటల నీళ్లు
-మైనార్టీలకు రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు
-అభివృద్ధిలో అందరికీ భాగస్వామ్యం
-బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
-కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్,
-పరకాల ఎన్నికల సభల్లో సీఎం కేసీఆర్









**హైదరాబాద్, నవంబర్ 17 (అక్షరం న్యూస్ ):**
కాంగ్రెస్ పార్టీ వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తమని మ్యానిఫెస్టోలో పెట్టింద్రు.. అదే జరిగితే మళ్లీ పైరవీకారులు, లంచగొండులు, దళారుల దందా మొదలవుతుదని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రజలను హెచ్చరించారు. ధరణిని తీసేస్తే రైతుబంధు, రైతుబీమా ఎట్లా రావాలే.. ధాన్యం కొన్న డబ్బులు తారుమారైతయి.. వాటిని కాపాడేటోళ్లు కావాల్నా.. కిందమీద చేసేటోళ్లు కావాల్నా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని, లేదంటే పదేండ్ల కష్టం బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని తెలిపారు. కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, పరకాలలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు

## 42 పేజీలు.. 420 అబద్ధాలు..

# చార్‌సౌబీస్ మ్యానిఫెస్టో

కాంగ్రెస్ పార్టీవి ఆచరణ సాధ్యం కాని హామీలు
జనం తిరగబడతారనే 24 గంటల కరెంటు చేర్చారు
బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను కాంగ్రెస్ కాపీ కొట్టింది
రాహుల్‌గాంధీ గ్యారెంటీలన్నీ ఎన్నికల గారడీలే
కర్ణాటకలో అమలు చేయనందుకు సారీ చెప్పాలి
జనరల్ డయ్యర్‌లా కాంగ్రెస్ నేత చిదంబరం తీరు
బీజేపీ నేత ఈటల రాజేందర్‌వి ఝూటా మాటలు
కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం పక్కా: హరీశ్



**హైదరాబాద్, నవంబర్ 17 (అక్షరం న్యూస్ ):**
కాంగ్రెస్ పార్టీది చార్ సౌ బీస్ (420) మ్యానిఫెస్టో అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎట్లాగూ గెలిచేది లేదన్న ఉద్దేశంతో 42 పేజీల కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి

## కాంగ్రెస్ వందల మంది బిడ్డలను

# పొట్టనబెట్టుకున్నది

ప్రగతి సాగాలంటే బీఆర్ఎస్ గెలవాలి
ఇక్కడి కాంగ్రెస్, బీజేపోళ్లు రాహుల్‌గాంధీ, నరేంద్రమోదీ చేతిలో కీలుబొమ్మలు
ఢిల్లీ పార్టీలకు ఓటేస్తే సింగరేణి మింగేస్తరు
వారిని నమ్మి ఓటేస్తే హైదరాబాద్ ఆగమే
తెలంగాణకు ఉన్న ఒకే గొంతు కేసీఆర్..
ఎంతమంది వచ్చినా మాకు భయం లేదు
సుడిగాలి పర్యటనలో మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 17 (అక్షరం న్యూస్ ):**
ఉద్యమంలో వందల మంది మన బిడ్డలను పొట్టనబెట్టుకున్న హంతక, నరహంతక కాంగ్రెస్‌ను క్షమిద్దామా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారక రామారావు ప్రశ్నించారు.

## 20 కల్లా బ్యాలట్ పత్రాల

# ముద్రణ పూర్తి

**కొత్తగా 299 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు డిప్యూటీ సీఈవో సత్యవాణి వెల్లడి**



12లో

# మధ్యప్రదేశ్‌లో 76% పోలింగ్

**ఛత్తీస్‌గఢ్ తుది విడతలో 74%**
**ముగిసిన రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు**
**పలు చోట్ల ఘర్షణలు.. పలువురికి గాయాలు**
**ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ దాడిలో జవాన్ మృతి**

**న్యూఢిల్లీ/భోపాల్/రాయ్‌పూర్, నవంబర్ 17:**
మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలు పలు చోట్ల ఘర్షణలు, ఉద్రిక్తతల మధ్య ముగిశాయి. మధ్యప్రదేశ్‌లో 230 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతగా, ఛత్తీస్‌గఢ్‌లో 70 స్థానాలకు రెండో(తుది) విడత ఎన్నికల పోలింగ్ శుక్రవారం జరిగింది. కడపటి వార్తలు అందే సమయానికి మధ్యప్రదేశ్‌లో 76.22 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 74 శాతం ఓటింగ్ నమోదైంది. సంబంధిత పత్రాల పరిశీలన తర్వాత కచ్చితమైన ఓటింగ్ శాతం శనివారం వెల్లడవుతుందని అధికారులు పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని రాజ్‌నగర్ నియోజకవర్గంలో రెండు గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణలో కాంగ్రెస్ అభ్యర్థి అనుచరుడు ఒకరు మరణించారు. ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో ఒక కేంద్రంలో పోలింగ్ అనంతరం సిబ్బంది తిరిగి వెళ్తుండగా నక్సలైట్లు పేలుడు జరిపారు. ఈ ఘటనలో



# ధరణిపోతే దళారి దందా

'తెలంగాణలో మునుపు సాగునీళ్లు ఎట్లుండె? ఎంత సాగయ్యింది? ఇప్పుడు ఎంత సాగవుతున్నది? ఇవాళ తెలంగాణ 3 కోట్ల టన్నుల ధాన్యం పండిస్తున్నది. చిన్నచిన్న ప్రాజెక్టులు కూడా పూర్తయితే 4 కోట్ల టన్నుల ధాన్యం పండిస్తది. రాబోయే రోజుల్లో మరెంతో మంచి జరుగుతుంది. ఇది ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ఓటేయండి. లేదంటే పదేండ్లు బీఆర్ఎస్ పడ్డ కష్టం బూడిదిలో పోసిన పన్నీరైతది. మళ్లీ మొదటికొస్తది. పాలిచ్చే బర్రెను అమ్ముకొని దున్నపోతును తెచ్చుకున్నట్టు అయితది' అని సీఎం కేసీఆర్ హెచ్చరించారు. గోల్‌మాల్ కావొద్దని.. నిజమేదో, అబద్ధమేదో గమనించాలని సూచించారు. అభ్యర్థుల గుణగణాలతోపాటు వారి వెనక ఉన్న పార్టీల గురించి ఆలోచన చేయాలని కోరారు. రైతులు, పేదల గురించి పార్టీల దృక్పథం ఏమిటి? ఆలోచన విధానం ఎలా ఉన్నది? ఎటు తీసుకుపోతుంది? గతంలో అవకాశమిస్తే ఏం చేశారు? రేపు ఏం చేస్తారు? అనేది ఆలోచించాలని, గుడ్డిగా ఓటు వేయవద్దని సూచించారు.

### కాంగ్రెస్, బీజేపీలకు ఓటెందుకెయ్యాలి?

కాంగ్రెస్ అంటేనే దోఖాబాజీ పార్టీని సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టి, 58 ఏండ్లు ఏడిపించిన పార్టీ కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో మంచినీళ్లు, సాగునీళ్లు లేవని, చేనేత కార్మికులు, రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారని, ప్రజలు వలసపోవాల్సిన దుస్థితి వచ్చిందని గుర్తుచేశారు. 'కాంగ్రెస్ హయాంలో దళారులు, పైరవీకారులు, లంచగొండులదే రాజ్యం. ఇప్పుడు వాళ్లు మళ్లా రైతుబంధు వేస్ట్ అంటున్నారు. పీసీసీ అధ్యక్షుడు 24 గంటల కరెంటు వద్దు, 3 గంటలు సరిపోతది అని దుర్మార్గంగా ప్రకటిస్తున్నారు. బీజేపీకి మత పిచ్చి తప్ప మరొకటి ఏదీ రాదు. ఒక పార్టీ తెలంగాణను ముంచింది. మరోపార్టీ నిధుల కోత పెడుతున్నది. మరి ఆ పార్టీలకు ఓటెందుకు వేయాలి? బీజేపీ, కాంగ్రెస్‌లకు ఒక్క ఓటు కూడా వేయొద్దు' అని పిలుపునిచ్చారు.

### బీఆర్ఎస్‌తో గుణాత్మక మార్పులు

బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అద్భుతమైన ప్రగతిని సాధించామని సీఎం కేసీఆర్ తెలిపారు. తలసరి ఆదాయం, తలసరి విద్యుత్తు వినియోగంలో దేశంలో తెలంగాణ నంబర్ వన్ స్థానానికి చేరుకొన్నదని వివరించారు. ఆర్థిక క్రమశిక్షణ వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సామాజిక, ప్రభుత్వ బాధ్యతగా వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితరులకు పెన్షన్లను రూ.200 నుంచి రూ.2000కు పెంచామని, దేశంలో ఇంత పెద్ద మొత్తం పెన్షన్ ఇస్తున్న ఘనత బీఆర్ఎస్‌దేనని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పెన్షన్‌ను రూ.5000కు పెంచుతామని ప్రకటించారు. 'కంటి వెలుగు ద్వారా 80 లక్షల మందికి అద్దాలు పంపిణీ చేశాం. అమ్మఒడి, కేసీఆర్ కిట్ ఇస్తున్నాం. పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి కింద ఆర్థికసాయం చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తున్నాం. విప్లవాత్మక రైతుబంధు, రైతుబీమా పథకాలను అమలు చేస్తున్నాం. నష్టాన్ని కూడా భరించి రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నది. భూముల భద్రతకు ధరణి పోర్టల్ తీసుకొచ్చాం. రాష్ట్రాన్ని ఆర్థికంగా పటిష్ఠం చేస్తున్నాం. పట్టణాలు, నగరాలు, గ్రామాలు అప్పుడు ఎట్లుండె? ఇప్పుడు ఎట్ల ఉన్నయో ఆలోచించాలి. అభివృద్ధిలో అన్ని వర్గాలను కలుపుకుపోతున్నాం. మైనార్టీల అభివృద్ధికి పదేండ్లలో రూ.12 వేల కోట్లు ఖర్చుచేశాం. కాంగ్రెస్ పాలనలో కర్ఫ్యూలు, పేలుళ్లు, మతకల్లోలాలు తప్ప ఏమీ లేవు. ఇప్పుడు పొరపాటు చేస్తే పదేండ్లుగా బీఆర్ఎస్ పడ్డ కష్టం మొత్తం బూడిదిలో పోసిన పన్నీరైతది. మళ్లీ మొదటికొస్తది' అని హెచ్చరించారు.

### 24 గంటల పాటు నల్లా నీళ్లు

'ఆడబిడ్డ బిందె పట్టుకుని బజార్ల కనపడితే ఆ ప్రాంత ఎమ్మెల్యే రాజీనామా చేయాలని కఠిన నిబంధనలు పెట్టుకున్నం. మిషన్ భగీరథను పూర్తిచేసినం. నీళ్ల తిప్పలు, పీడలు బంద్ అయినవి. ప్రస్తుతం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా నీళ్లను ఇస్తున్నాం. రాబోయే కొద్ది రోజుల్లోనే పొద్దున సాయంత్రం కాకుండా 24 గంటలపాటు నల్లా నీళ్లు వచ్చేటట్టు ప్రయత్నాలు చేస్తున్నం. ఆ దిశగా పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఆ విధానం పలు చోట్ల విజయవంతమైంది. గతంలో ఏ ప్రభుత్వమైనా ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చిందా? ఇప్పుడు పబ్లిక్ నల్లాలు ఉన్నాయా? బిందెలు పట్టుకుని ఎవరైనా బయటకు వస్తున్నారా? ఇది అభివృద్ధి కాదా?' అని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. ఎవరెన్ని మొత్తుకున్నా మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టంచేశారు. ప్రజలతో మనం, మనతో ప్రజలు ఉన్నారని, ఇంకా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు పురోగమిద్దామని తెలిపారు. రైతుబంధును రూ.10 వేల నుంచి రూ.16 వేలకు పెంచుతామని, రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కలిపి మొత్తంగా ఇప్పటికే 1019 గురుకులాలు ఏర్పాటు చేశామని, రాబోయే రోజుల్లో అగ్రవర్ణ పేదల కోసం నియోజకవర్గానికి ఒకటి చొప్పున 119 గురుకులాలు ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.

### అద్భుత విజయాలు అందించిన గడ్డ కరీంనగర్

తెలంగాణ ఉద్యమ చరిత్రలో 2001 మే 17 కరీంనగర్ ఎస్సారార్ కాలేజీ మైదానం వేదికగానే మొట్టమొదటి సింహగర్జన సభ నిర్వహించుకున్నామని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు. దళితబంధు, రైతుబంధు, రైతుబీమా వంటి అనేక కార్యక్రమాలను కరీంనగర్ వేదికగా ప్రారంభించామని చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి, ప్రజలకు, వ్యక్తిగతంగా ఉద్యమనాయకుడిగా తనకు అనేక విజయాలను అందించిన కరీంనగర్ గడ్డకు శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని ప్రకటించారు. కేసీఆర్ శవయాత్రనో, తెలంగాణ జైత్రయాత్రనో అని పిలుపునిచ్చి ఆమరణ దీక్షకు శ్రీకారం చుట్టింది కూడా కరీంనగర్ నుంచేనని, అలా అనేక ఉద్యమ ఘట్టాల్లో ప్రథమ స్థానంలో ఉండేది కరీంనగర్ గడ్డ అని సీఎం కేసీఆర్ కొనియాడారు.

### దివ్యధామంగా కొండగట్టు..

చొప్పదండి నియోజకవర్గంలో కొలువైన కొండగట్టు అంజన్న ఆలయాన్ని దివ్యదామంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధంచేస్తున్నామని సీఎం కేసీఆర్ చెప్పారు. కాంటారు, కొండలతో కూడుకున్నది కావడంతోప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. అవసరమైతే రూ.వెయ్యికోట్లు ఖర్చుచేసి బ్రహ్మాండంగా అభివృద్ధిచేస్తామని హామీ ఇచ్చారు. కొండగట్టు అంజన్న చల్లటి దీవెనలు అందరి మీద ఉండాలని సీఎం కేసీఆర్ ప్రార్థించారు. 'కాంగ్రెసోళ్లు ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తరట. ధరణిని భూమాత చేస్తమని మ్యానిఫెస్టోలో ప్రకటించారు. భూ భారతి అని 30 -40 ఏండ్ల క్రితమే తెచ్చారు. దానితో ఏం కా లె. మళ్లీ పాత కథలే. అదే పైరవీకారులు, అదే లంచాలు, దందాలు, అదే దళారులు. ధరణి తీసేస్తే రైతుబంధు, రైతుబీమా ఎట్ల రావాలె? ధాన్యం కొన్న డబ్బులు తారుమారైతయ్. వాటిని కాపాడేటోళ్లు కావాల్నా? కిందిమీద చేసేటోళ్లు కావాల్నా?' అని ప్రశ్నించారు.

### పరకాల అభివృద్ధి బాధ్యత నాది

పరకాలలో గతంలో అనేక ఇబ్బందులుండేవని, అందుకే ప్రజలను ఆదుకోవాలని సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చామని సీఎం కేసీఆర్ తెలిపారు. 'కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్ ఇకడకు రావడం చాలా సంతోషం. వస్త్ర పరిశ్రమ కొలువుదీరడం హర్షణీయం. ఈ పరిశ్రమ రాకతో మా పిల్లలకు ఉద్యోగాలొస్తున్నాయని చెబుతుండ్రు. పరకాలకు అడిషనల్ కోర్టు అవసరమున్నదని ఎమ్మెల్యే ధర్మారెడ్డి కోరారు. హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో మాట్లాడి కోర్టును మంజూరు చేయిస్తా. ధర్మారెడ్డి మంచి మనిషి. ఎప్పుడొచ్చినా నియోజకవర్గం పనే అడిగారు. అలాంటి మంచి అభ్యర్థిని గెలిపించాలి. పరకాల అభివృద్ధికి ఏం కావాలంటే అది చేసిపెట్టే బాధ్యత నాది' సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### సుంకె రవిశంకర్‌ను దీవించండి

రాష్ట్రంలో ఇప్పటికే 57 సభల్లో పాల్గొన్నానని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఎన్నికల ప్రచారంలో ఎక్కడికిపోయినా జనం అంచనాలకు మించి వచ్చి జయజయధ్వానాల పలుకుతున్నారని, భుజం తట్టి ముందుకెళ్లమని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఇదే తరహాలో చొప్పదండి ప్రజల దీవెన ఉండాలని కోరారు. ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీకే ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. 'ఒకనాడు చొప్పదండి నియోజకవర్గంలో సాగునీళ్లకు కరువుండె. రైతులు బోర్లువేసి నీళ్లు పడక ఆత్మహత్యలు చేసుకునేటోళ్లు. ఇదే నియోజకవర్గంలో రామచంద్రాపురం సర్పంచ్ తిరుపతి బోర్లు వేసివేసి నీళ్లు పడక.. చివరికి బోరు దగ్గరే ప్రాణం ఇడిసిండు. ఇప్పుడా పరిస్థితి లేదు. బ్రహ్మాండంగా పంటలు పండుతున్నయ్. ఇదంతా ప్రజల ముందే ఉన్నది' అని గుర్తుచేశారు. చొప్పదండిలో నేడు 1.25 లక్షల ఎకరాల్లో పంటలు పండుతున్నాయని తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ కొట్లాడి 100 పడకల దవాఖాన తీసుకొచ్చారని, మంచి వైద్యం అందుబాటులోకి వస్తుందని, వాటిని ఆలోచించి ఓటువేయాలని కోరారు. ఎమ్మెల్యే రవిశంకర్ విజ్ఞప్తి మేరకు గోపాల్‌రావుపేట, గర్షకుర్తి మండలాలు చేస్తామని సీఎం కేసీఆర్ హామీనిచ్చారు.

అభివృద్ధిలో అన్ని వర్గాలను కలుపుకుపోతున్నాం. మైనార్టీల అభివృద్ధికి పదేండ్లలో రూ.12 వేల కోట్లు ఖర్చుచేశాం. కాంగ్రెస్ పాలనలో కర్ఫ్యూలు, పేలుళ్లు, మతకల్లోలాలు తప్ప ఏమీ లేవు. ఇప్పుడు పొరపాటు చేస్తే పదేండ్లుగా బీఆర్ఎస్ పడ్డ కష్టం బూడిదిలో పోసిన పన్నీరైతది. మళ్లీ మొదటికొస్తది

### గంగుల కమలాకర్ మొండిమనిషి

కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ చాలా మొండిమనిషి అని, పట్టుబడితే విడవబోరని సీఎం కేసీఆర్ ప్రశంసలు కురిపించారు. కరీంనగర్‌లో నేడు మొత్తం సీసీ రోడ్లే ఉన్నాయని, నగరం అని పిలిచే స్థాయికి కరీంనగర్ పట్టణాన్ని సుందరీకరించారని అభినందించారు. గత ప్రభుత్వాలు ఇంత అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రజల పట్ల అభిమానం ఉండి పనిచేసే కమలాకర్ లాంటి నేతలు ఉంటేనే ఇలాంటి అభివృద్ధి సాధ్యమైతదని తెలిపారు. 410 కోట్లతో చేపట్టిన మానేరు రివర్ ఫ్రంట్ పనులు పూర్తయితే కరీంనగర్ బ్రహ్మాండమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. తీగల వంతెనపై కొంచెం డాంబర్ కరిగితే రాద్ధాంతం చేస్తూ కూలగొట్టాలని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విస్తారమైన అడవి ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అడవినంతా అమ్మేసి కరగ నాకితే.. నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం ద్వారా మొక్కలు నాటుతూ అటవీ విస్తీర్ణాన్ని పెంచుతున్నదని తెలిపారు.

# మధ్యప్రదేశ్‌లో 76% పోలింగ్

సిబ్బందికి ఎస్కార్ట్‌గా ఉన్న ఐటీబీపీ జవాన్ మృతిచెందారు.

మధ్యప్రదేశ్‌లోని ఛతార్‌పూర్ జిల్లా రాజ్‌నగర్‌లో రెండు పార్టీల గ్రూపుల మధ్య ఘర్షణ జరిగింది. శుక్రవారం ఉదయం జరిగిన ఈ ఘర్షణల్లో కాంగ్రెస్ అభ్యర్థి విక్రమ్ సింగ్ అనుచరుడు ఒకరు మరణించాడని జిల్లా ఎస్పీ అమిత్ సంఘి వెల్లడించారు. రాష్ట్రంలోని పలు ఇతర చోట్ల కూడా ఘర్షణలు చోటుచేసుకొన్నాయి. ఇండోర్ జిల్లా మహూ ఏరియాలో రెండు గ్రూపుల మధ్య వాగ్వివాదంలో ఐదుగురు గాయపడ్డారు. మోరేనా జిల్లా దిమాని నియోజకవర్గంలోని ఓ గ్రామంలో ఓటేసేందుకు వెళున్న వారిని కొంత మంది అడ్డుకోవడంతో జరిగిన ఘర్షణల్లో ఇద్దరికి గాయాలయ్యాయి.

పోలింగ్ సిబ్బందికి ఎస్కార్ట్‌గా వెళ్తుండగా..

ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో మణిపూర్ పోలీసుస్టేషన్ పరిధిలో నక్సల్స్ జరిపిన పేలుళ్లలో ఐటీబీపీ జవాన్ మరణించారు. పోలింగ్ అనంతరం సిబ్బందికి ఐటీబీపీ హెడ్‌కానిస్టేబుల్ జోగిందర్ శర్మ ఎస్కార్ట్‌గా వెళ్తున్నారు. ఈ క్రమంలో బడే గోబ్రా గ్రామం సమీపంలో నక్సల్స్ పేలుడు జరిపారని పోలీసులు వెల్లడించారు.ఎన్నికల నిర్వహణలో అతివలు సత్తా చాటారు. ఒక అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అన్ని పోలింగ్ బూత్‌లలో పూర్తిగా మహిళా బృందాలే విధులు నిర్వహించిన ఘటన దేశ ఎన్నికల చరిత్రలోనే తొలిసారిగా ఛత్తీస్‌గఢ్‌లో చోటుచేసుకుంది. ఆ రాష్ట్రంలో శుక్రవారం జరిగిన రెండో, ఆఖరి విడత పోలింగ్‌లో రాయ్‌పూర్ (నార్త్) నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 201 పోలింగ్ బూత్‌లలో ఎన్నికల విధులన్నీ మహిళలే నిర్వహించారు. పురుషుల ప్రమేయం లేకుండా, అన్ని విభాగాలలో మహిళలే విధులు నిర్వహించారు. ఇది దేశంలోనే తొలిసారని ఎన్నికల సంఘం ప్రకటించింది.

## చంద్రయాన్-4కి ఇస్రో సన్నద్ధం!

పుణే, నవంబర్ 17: చంద్రయాన్-3 విజయవంతమైన నేపథ్యంలో మరో రెండు లూనార్ మిషన్లకు ఇస్రో సిద్ధమవుతున్నది. లూపెక్స్, చంద్రయాన్-4 ప్రాజెక్టుల ద్వారా 350 కేజీల ల్యాండర్‌ను చంద్రుడి 90 డిగ్రీల ప్రాంతంలో(చీకటి వైపు) ల్యాండ్ చేయడానికి, శాంపిల్ రిటర్న్ మిషన్ ప్రయోగానికి పనిచేస్తున్నామని అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ వెల్లడించారు. శుక్రవారం పుణేలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెట్రాలజీ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'చంద్రయాన్-4లో చంద్రుడిపై దిగిన తర్వాత అక్కడి ఉపరితలం నుంచి శాంపిల్ తీసుకొని వెనక్కు వచ్చే అవకాశం ఉంది. వచ్చే 5-7 ఏండ్లలో ఈ ప్రతిష్ఠాత్మక మిషన్‌ను చేపడతాం' అని ఆయన అన్నారు.

## 20 కల్లా బ్యాలట్ పత్రాల

# ముద్రణ పూర్తి

**హైదరాబాద్, నవంబర్ 17 (అక్షరం న్యూస్ ):**

రాష్ట్రంలో బ్యాలట్ పేపర్ల ముద్రణ ప్రారంభమైందని, ఈ నెల 18 కల్లా పోస్టల్ బ్యాలట్, 20వ తేదీ కల్లా ఈవీఎంల బ్యాలట్ పేపర్ల ముద్రణ పూర్తిచేయనున్నట్టు రాష్ట్ర ఎన్నికల డిప్యూటీ సీఈవో సత్యవాణి తెలిపారు. చంచల్‌గూడలోని ప్రభుత్వ ముద్రణాలయంలో వీటిని ముద్రిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అదనంగా మరో 299 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేయనున్నామని తెలిపారు. బీఆర్‌కేఆర్ భవన్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో సత్యవాణి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల బరిలో 2,290 మంది అభ్యర్థులు ఉన్నారని చెప్పారు.పెరిగిన ఓటర్లు, దూర ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వల్ల కొత్తగా 299 బూత్‌ల ఏర్పాటుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిందని చెప్పారు. కొత్త వాటితో కలిపి రాష్ట్రంలో మొత్తం 35,655 పోలింగ్ కేంద్రాలుంటాయని తెలిపారు. ఇంటి వద్ద ఓటింగ్ వేసే తేదీలను ఖరారు చేసే అధికారం ఆయా రిటర్నింగ్ అధికారులకే ఉంటుందని చెప్పారు. ఆ తేదీలను అభ్యర్థులకు, ఓటర్లకు తెలుపుతారని వివరించారు. ఇంటివద్ద ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న వారు పోలింగ్ బూత్‌లో ఓటు వేసే అవకాశం లేదని అన్నారు.

ఎన్నికలపై నిఘాకు సమీకృత నియంత్రణ వ్యవస్థ

రాష్ట్రంలో ఎన్నికలను స్వేచ్ఛగా, సక్రమంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి కేంద్ర ఎన్నికల సంఘం సమీకృత నియంత్రణ వ్యవస్థ-ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటుచేసింది. ఎన్నికల నేపథ్యంలో జరిగే హింస, దౌర్జన్యం, కుల, మత రాజకీయాలు, పోలింగ్ కేంద్రాల ఆక్రమణ, తప్పుడు సమాచారం, సైబర్ నేరాలు, విద్వేష ప్రసంగాలు, ప్రలోభాల వంటి సమస్యలపై ఈ కేంద్రం నుంచి దృష్టి సారించనున్నారు.

**42 పేజీలు.. 420 అబద్ధాలు..**

# చార్‌సౌబీస్ మ్యానిఫెస్టో

విశ్వసనీయత లేదని చెప్పారు. ప్రజలు ఎక్కడ కొడతారోనన్న భయంతోనే 24 గంటల కరెంటు ఇస్తామని మ్యానిఫెస్టోలో చేర్చారని దుయ్యబట్టారు. శుక్రవారం ఆయన సిద్దిపేట జిల్లా గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో రోడ్‌షోలు నిర్వహించడంతోపాటు గజ్వేల్‌లో దివ్యాంగుల ఆత్మీయసమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఆర్నెళ్ల క్రితం కర్ణాటకలో కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలు ఎందుకు గెలిపించామా? అని ఇప్పుడు బాధపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్టేనని అక్కడి ప్రజలు చెప్తున్నారని పేర్కొన్నారు. కర్ణాటకలో రైతులకు కనీసం 3 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. తెలంగాణలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ అడ్డగోలు వాగ్దానాలు చేస్తున్నదని, రైతుబంధు, కల్యాణలక్ష్మి, గొర్రెల పంపిణీ వంటి పథకాలను కాపీ కొట్టిందని ఎద్దేవా చేశారు.

కర్ణాటకలో కాంగ్రెస్‌ను నమ్మిన పాపానికి ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, జనరేటర్లు దిక్కు అవుతున్నాయి. అటువంటి స్థితే తిరిగి తెలంగాణలో రావాలా? ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే సొంత గ్రామంలోనే తాగునీరు, సాగునీరు, కరెంటు కష్టాలతో ప్రజలు సతమతం అవుతున్నారు.

### ఓట్ల కోసం ఈటల ఝూటా మాటలు

బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఓట్ల కోసం ఝూటా మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండి పడ్డారు. మంత్రిగా ఉన్న సమయంలో సీఎం కేసీఆర్ గొప్పోడు, మంచివాడు అని చెప్పిన ఈటల పార్టీ మారగానే మాట కూడా మార్చారని విమర్శించారు. అన్నం పెట్టిన కేసీఆర్‌ను మోసం చేసింది నువ్వు, సున్నం పెట్టింది నువ్వు అని ఆగ్రహం వ్యక్తంచేశారు. బూతులు మాట్లాడే వారికి పోలింగ్ బూత్‌ల్లోనే ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. బీఆర్ఎస్ ఎడాపెడా అప్పులు చేసిందని విమర్శిస్తున్న ఈటల రాజేందర్.. తాను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఎందుకు సంతకాలు పెట్టారని ప్రశ్నించారు. 3 గంటల కరెంటు, 10 హెచ్‌పీ మోటర్లు కావాలంటున్న రేవంత్‌రెడ్డికి వ్యవసాయం తెలవదన్నారు.

### కేసీఆర్ రాక ముందు గజ్వేల్ ఎలా ఉండే..?

కేసీఆర్ రాకముందు గజ్వేల్ ఎలా ఉన్నదో.. ఇప్పుడు ఎలా ఉన్నదో ఆలోచించాలని హరీశ్‌రావు కోరారు. ఎవరో వచ్చి చెప్పే మాటలు నమ్మవద్దని, కండ్ల ముందు జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూడాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ గోదావరి నీళ్లు తెచ్చి మీ కాళ్లు కడిగింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ కరువు, కరెంటు కష్టాలు వస్తాయని పేర్కొన్నారు. 24 గంటల కరెంటు కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలని, సీఎం కేసీఆర్‌ను నిండు మనసుతో దీవించాలని కోరారు. 70 ఏండ్లలో జరగని అభివృద్ధిని తొమ్మిదేండ్లలో చేసిన నాయకుడు సీఎం కేసీఆర్ అని చెప్పారు. నీళ్లు, కరెంటు, దవాఖానలు తెచ్చింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. రోడ్లు వేసి అభివృద్ధి చేసింది కేసీఆర్ అని గుర్తుచేశారు. రోడ్లకు గతుకులు వస్తే రేపు డాంబర్ కూడా కాంగ్రెస్, బీజేపీ వాళ్లు వేయరని ఎద్దేవా చేశారు. గజ్వేల్ దశ, దిశ మార్చింది కేసీఆర్ అని స్పష్టంచేశారు. నెత్తి మీద గంగమ్మ లెక కొండపోచమ్మసాగర్ తెచ్చింది కేసీఆర్ అని గజ్వేల్ ప్రజలు చెప్పుకుంటారని తెలిపారు. దక్షిణ భారతదేశంలో హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అవుతారని ధీమా వ్యక్తంచేశారు. గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### రాహుల్ గ్యారెంటీలు ఎన్నికల గారడీలు

రాహుల్‌గాంధీ ప్రకటిస్తున్న గ్యారెంటీలు ఎన్నికల గారడీలని మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కర్ణాటకలో తాము ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు రాహుల్‌గాంధీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలంటూ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ తెలంగాణలోనూ ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేయాలని చూస్తున్నదని విమర్శించారు. శుక్రవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో కర్ణాటక దివాలా తీసిందని, ఆ పార్టీకి ఆర్థిక రంగంపై పట్టులేదని, మ్యానిఫెస్టో అమలుపై చిత్తశుద్ధిలేదని, సంపద సృష్టిపై ప్రణాళిక లేదని విమర్శించారు. 'వెలుగు దీపావళి కావాలా? కర్ణాటకలోలాగా ఆర్థిక దివాళా కావాలా? అభివృద్ధిని పాతరేసి, సంక్షేమానికి సమాధి కట్టే కర్ణాటక మాడల్ కావాలా?' ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఇచ్చిన గ్యారెంటీలకు షరతులు పెట్టి మోసం చేస్తున్నదని, రేపు తెలంగాణలో అదే పరిస్థితి సృష్టించదనే గ్యారెంటీలేదని పేర్కొన్నారు. కొత్త స్కీమ్‌ల జాడలేదు కానీ పాత పథకాలకు కర్ణాటక కాంగ్రెస్ పాతరేస్తున్నదని విమర్శించారు. కర్ణాటకలో విద్యార్థుల స్కాలర్‌షిప్పుల్లో 80 నుంచి 85% కోతలతో వాతలు పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్పును రూ.60 వేల నుంచి రూ.11 వేలకు తగ్గించిందని చెప్పారు. పీజీ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్పును రూ.35 వేల నుంచి రూ.10 వేలకు తగ్గించారని, ఇంజనీరింగ్, మెడిసిన్, పీజీ విద్యార్థులపై పెనుభారం మోపిందని విమర్శించారు. వంద రోజుల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ మొదలుపెట్టి కర్ణాటకలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను భర్తీచేస్తామని ప్రకటించిన రాహుల్‌గాంధీ ఆర్నెళ్లు అయినా ఒక్క నోటిఫికేషన్ ఎందుకు విడదల చేయలేదని ప్రశ్నించారు. కర్ణాటకలో యువశక్తిని ఈ సంవత్సరం పాస్ అయినవారికే ఇస్తామని, పాతవారికి ఇవ్వమని మెలికపెట్టింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కర్ణాటకలో యువశక్తి పథకం ఒక్కరికీ అందించలేదని చెప్పారు.

శక్తి స్కీమ్‌లో శక్తి లేదు. గృహలక్ష్మి స్కీమ్‌లో లక్ష్మి లేదు. అన్నభాగ్య స్కీమ్‌లో బియ్యం లేవు. గృహజ్యోతి పథకంలో అంతా చీకట్లే. కర్ణాటకలో 5 గ్యారంటీలు చూసి ఓటేసిన ప్రజలకు అడుగడుగునా నిరాశే ఎదురైంది. కాంగ్రెస్‌ను నమ్మి అవకాశం ఇచ్చిన కర్ణాటక ప్రజలకు నిత్యం నరకం చూపిస్తున్నారు.

### రాహుల్‌కు దమ్ముంటే కర్ణాటక మాడల్‌తో ఓట్లు అడగాలి

రాహుల్‌గాంధీకి దమ్ముంటే కర్ణాటక మాడల్‌తో ఓట్లు అడగాలని మంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. రాహుల్‌గాంధీ రాంగ్ గాంధీగా మారిపోయాడని ఎద్దేవా చేశారు. కర్ణాటక ఫెయిల్యూర్ మాడల్‌ను మెడలో వేసుకొని వస్తే నమ్మేందుకు ఎవరూ లేరని చెప్పారు. కర్ణాటక వలె మోసపోయే సమాజం తెలంగాణ కాదనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. కర్ణాటక ప్రజలను ఫెయిల్‌చేసిన రాహుల్ తెలంగాణ ప్రజల సంతోషాన్ని కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కర్ణాటకలో ఆర్నేళ్ల కాంగ్రెస్ పాలనలో 357 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని హరీశ్‌రావు వివరించారు. మళ్లీ మనకు ఇటువంటి పరిస్థితి రావాల్నా? అని ఆలోచించాలని తెలంగాణ రైతాంగాన్ని కోరారు. కర్ణాటకలో అన్ని వర్గాల ప్రజలు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారని వివరించారు. ఆర్నేళ్ల కింద కాంగ్రెస్‌కు ఓటేసి తప్పుచేసిన కర్ణాటక ప్రజలు తలలు పట్టకుంటున్నారని, అటువంటి దుస్థితి తెలంగాణకు రాకూడదనే తమ తాపత్రయమని చెప్పారు. గెలిచే దాకా ఒక చాన్స్ ఇవ్వాలని అడిగి, గెలిచినంక ఎక్స్‌క్యూజ్‌మీ ప్లీజ్ అనే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని, తిరిగి కేసీఆర్‌కే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

### రేవంత్‌ది మేకపోతు గాంభీర్యం

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిది మేకపోతు గాంభీర్యమని మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. డిసెంబర్ 9న తాను సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నట్టు ప్రకటించుకున్న నేపథ్యంలో మీడియా అడిగిన ప్రశ్నకు పై విధంగా స్పందించారు. గత ఎన్నికల్లో కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ప్రకటించిన వ్యక్తి ఇప్పుడు సీఎం అవుతానని ప్రకటించుకుంటే ఏమవుతుందో ప్రజలే తేల్చుతారని పేర్కొన్నారు. ఎవరెన్ని కలలు కన్నా రాష్ట్రంలో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆరే ప్రమాణ స్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్, కత్తి కార్తీక తదితరులు పాల్గొన్నారు.

### జనరల్ డయ్యర్ సారీ చెప్పినట్టుగా చిదంబరం తీరు

తెలంగాణ ప్రజల హృదయాలను గాయపరచిన కేంద్ర మాజీ మంత్రి చిదంబరం బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని తక్కువ చేసి మాట్లాడిన చిదంబరంపై ఆయన నిప్పులు చెరిగారు. 'కడుపులో చిచ్చుపెట్టి.. కండ్లు తుడవ వస్తరా' అంటూ ప్రజాకవి కాళోజీ రాసిన కవితను గుర్తుచేస్తూ.. చిదంబరం వ్యవహారసరళి కూడా అట్లాగే ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరుల తల్లుల కడుపుకోతపై చిదంబరం కారం చల్లినట్టే ఉన్నదని విమర్శించారు. అమరుల తల్లులు శోకం కాంగ్రెస్‌కు శాపంగా మారుతుందని హెచ్చరించారు. జలియన్‌వాలాబాగ్‌లో వెయ్యి మందిని కాల్చిచంపిన డయ్యర్ క్షమాపణ చెప్తే ఎట్లా ఉంటుందో.. చిదంబరం సారీ చెప్పినా అట్లనే ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంపినవారే సారీ చెప్పినట్టుగా చిదంబరం వ్యవహారం ఉన్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులను ప్రజాకోర్టులో నిలబెట్టి అమరవీరుల తల్లిదండ్రులు కొరడాతో కొట్టినా తక్కువేనని పేర్కొన్నారు.

కర్ణాటకలో హామీ ఇచ్చిన రాహుల్‌గాంధీ రాంరాం చెప్పారు. ప్రచారంలో మభ్యపెట్టిన ప్రియాంకాగాంధీ పత్తాలేకుండా పోయారు. ఏరు దాటాక తెప్ప తగిలేసినట్టు రాహుల్, ప్రియాంక కర్ణాటకను వదిలి తెలంగాణ మీద పడ్డారు. ప్రచార సమయంలో కనిపించే నాయకులు కావాలా? నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకులు కావాలా? ప్రజలు ఆలోచించాలి.

### బీఆర్ఎస్‌లోకి కత్తి కార్తీక

కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో పాల్గొన్న కత్తి కార్తీక కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం తెలంగాణభవన్‌లో మంత్రి హరీశ్‌రావు గులాబీ కండువా కప్పి ఆమెను పార్టీలోకి స్వాగతించారు. కత్తి కార్తీకకు సముచిత గౌరవం, మంచి భవిష్యత్ అందిస్తామని ఈ సందర్భంగా హరీశ్‌రావు హామీ ఇచ్చారు.

మ్మడి రాష్ట్రంలో 2004 నుంచి 2014 వరకు పదేండ్ల కాంగ్రెస్ పాలనలో భర్తీ చేసిన ఉద్యోగాలు 13 వేలు మాత్రమే. కేసీఆర్ హయాంలో తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల కల్పనతో దేశానికే నమూనాగా నిలిచింది. ఇప్పటికే 1.32 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశాం. మరో 80 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నది. ప్రైవేట్ రంగంలో 24 లక్షలు, ఐటీ రంగంలో 6 లక్షల ఉద్యోగాల కల్పన జరిగింది.

**కాంగ్రెస్ వందల మంది బిడ్డలను**

# పొట్టనబెట్టుకున్నది

1956లో ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్ అని, తెలంగాణకు, ఆంధ్రకు ఇష్టం లేని లగ్గం చేసింది ఢిల్లీ దొర రాహుల్‌ముత్తాత నెహ్రూ అని విమర్శించారు. 14 ఏండ్లు కొట్లాడి, రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీ మనదైతే.. 58 ఏండ్లు చావకొట్టింది కాంగ్రెస్ అని విరుచుకుపడ్డారు. ఆ దిక్కుమాలిన దరిద్రం కాంగ్రెస్‌ను మళ్లా తెచ్చుకుందామా? దరిద్రానికి నేస్తమైన హస్తాన్ని నెత్తిన పెట్టుకుందామా? ఆలోచించాలని పిలుపునిచ్చారు. మేమే వందల మంది తెలంగాణ పొలగాండ్లను చంపినమని కాంగ్రెస్ నేత చిదంబరం ఇప్పుడు సారీ చెప్తున్నడని, ఈ దిక్కుమాలిన పార్టీని క్షమిద్దామా? ఆలోచించాలని కోరారు. శుక్రవారం జూబ్లీహిల్స్,ఖైరతాబాద్, మంచిర్యాల నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, దివాకర్‌రావుకు మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలు, ఖానాపూర్ నియోజకవర్గం జన్నారంలో అభ్యర్థి జాన్సన్‌నాయక్‌కు మద్దతుగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెసోళ్లకు, బీజేపోళ్లకు టికెట్లు ఏడిస్తరు? బీఫామ్‌లు ఏడిస్తరు? వాళ్లకు పంచాయితీలైతే ఏడికిపోవాలే? రేపు ఏదైనా కొత్తవిధానం తీసుకురావాలంటే ఏడికిపోవాలే? బాత్‌రూమ్‌కు పోవాలంటే ఎవర్ని అడగాలే? ప్రశ్నిస్తే.. ఢిల్లీకి పోవాలే, ఢిల్లీ పెద్దలను అడగాలనే సమాధానా లు జనం నుంచి వచ్చాయి. దీనికి కేటీఆర్ మరి గిసొం టి సన్నాసులు మనకు అవసరమా? ఒక్కసారి ఆలోచన చేయాలె. రేపు సింగరేణిని ప్రైవేటీకరణ చేయాలని కాంగ్రెసోళ్లు, బీజేపోళ్లు అనుకుంటే ఆపడం ఇక్కడున్న సిపాయిలతో అవుతుందా? అని ప్రశ్నించారు.

### కేసీఆర్ కమిట్‌మెంట్ రాహుల్, మోదీకి ఉంటదా?

చావునోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌కు ఉండే కమిట్‌మెంట్ రాహుల్, మోదీకి ఎందుకు ఉంటుందని మంత్రి కేటీఆర్ అన్నారు. రియల్ ఎస్టే ట్ బ్రోకర్ల చేతుల్లో, ఓటుకు నోటు కేసులో దొంగల చేతుల్లో రాష్ట్రాన్ని పెడితే ఆగం కాకుండా ఉంటుం దా? అని ప్రశ్నించారు. 24 గంటల కరెంట్ కావా ల్నా.. కాంగ్రెస్ కావాల్నా? ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. మనందరం శివరాత్రికే జాగారం చేస్తాం కానీ, కాంగ్రెస్ హయాంలో రైతులు ప్రతి రాత్రీ జాగారమే చేసేటోళ్లు అని గుర్తుచేశారు. ఇవాళ రేవంత్.. తెలంగాణలో ఉండే బీద, బిక్క రైతుల ముఖాలకు 24 గంటల కరెంట్ ఎందుకు? 3 గంటలు చాలు.. 10 హెచ్‌పీ మోటర్ పెడితే 3 ఎకరాలు పారుతది అని చెప్తున్నడని, ఇవి వ్యవసాయం మీద సోయి ఉన్నోడు మాట్లాడే మాటలేనా? ఆలోచించాలని కోరారు. అందుకే నేను ఒక్కటే అడుగుతున్నా.. కరెంట్ కావాల్నా.. కాంగ్రెస్ కావాల్నా.. ఆలోచించుకోవాలని సూచించారు.

కరెంట్ గురించి మాట్లాడేందుకు కాంగ్రెసోళ్లకు సిగ్గు ఉండాలి. సీఎం కేసీఆర్ 24 గంటలు ఇస్తుంటే రేవంత్ కనపడత లేదంటా. నాకు తెల్వక అడుగుతా.. ఎక్కడన్న కరెంట్ కనపడతదా? రేవంత్ మంచిర్యాల లేదా ఖానాపూర్‌లో ఏ గల్లీకైన పోయి వైర్లను పట్టుకుంటే కరెంట్ ఉందో లేదో తెలిసిపోవడంతోపాటు రాష్ట్రానికి దరిద్రం కూడా పోతది.

%--% మంత్రి కేటీఆర్

### కులం కుంపటి లేదు.. మతం మంటలు లేవు..

కేసీఆర్ ప్రభుత్వ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో కులం కుంపట్లు, మతం మంటలు లేవని.. ప్రాంతం పేరుతో పంచాయతీ పెట్టలేదని, హైదరాబాద్ నగరం చాలా ప్రశాంతంగా ఉన్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఉన్నోళ్లంతా మా వారే, మా బిడ్డలే అని చూసుకున్నామని స్పష్టంచేశారు. బీఆర్ఎస్ పాలనలో కరెంట్ కష్టాలు లేవని, కంపెనీలు వచ్చి సంపద పెరుగుతున్నదని, ఉపాధి దొరుకుతుందని స్పష్టంచేశారు. దేశంలోని లక్షల మందికి అమ్మలా అన్నం పెడుతున్న హైదరాబాద్‌ను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అంటేనే కల్లోలం అని, ఒక్క సీఎంను దించడానికి పాతబస్తీలో మతకల్లోలాలు లేపి 400 మంది ప్రాణాలు తీసుకున్న చరిత్ర ఆ పార్టీది అని ధ్వజమెత్తారు. వారికి ప్రజలపై ఆరాటం ఉండదని, కుర్చీల కోసం ఒకరి కాలు ఒకరూ లాక్కునేందుకు సమయం సరిపోతుందని చెప్పారు. 11 సార్లు అవకాశం ఇస్తే ఏం చేయని కాంగ్రెసోళ్లు.. ఇప్పుడు ఒక్క ఛాన్స్ అంటూ వస్తున్నారని? అన్నారు. పొరపాటున తప్పు చేస్తే ఆ పాత చీకటి రోజులు తిరిగి వస్తాయని, మళ్లీ కరెంట్ కోతలు, కంపెనీల మూతలు, ఛార్జీల మోతలు తయారైతది కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ వస్తే హైదరాబాద్ ప్రగతి కుక్కలు చింపిన విస్తరే అవుతుందని అన్నారు. కాంగ్రెస్ వస్తే అస్థిర పాలన వస్తోందని, పెట్టుబడులు ఆగిపోతాయన్నారు.

### కాంగ్రెస్‌లో 11 మంది సీఎంలు

కాంగ్రెస్‌లో ఏ ఒక్క నాయకుడికైనా సీఎం కేసీఆర్ లాంటి విజన్ ఉన్నదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆ పార్టీలో ఇప్పుడే 11 మంది సీఎంలు ఉన్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ కలకత్తాకు వెళ్లి మమతబెనర్జీ బీజేపీకి బీటీం అని, ఢిల్లీకి వచ్చి కేజ్రివాల్ బీజేపీకి బీటీం, తెలంగాణకు వచ్చి బీఆర్ఎస్ బీటీం అం టున్నారని.. బీఆర్ఎస్ ప్రజలకు మాత్రమే బీటీం అ ని స్పష్టంచేశారు. బీజేపీకి ఇక్కడ డిపాజిట్ కూడా రా దని అన్నారు. కేసులతో బెదిరిస్తే భయపడేది లేదని, ఢిల్లీ వాళ్లకు మెడలు వంచేది లేదని, భవిష్యత్తులో ప్రజల ఆశీర్వాదం ఉంటే ఢిల్లీలో కూడా గులాబీ జెం డా ఎగురవేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు ఒరిగేదేమి లేదని, వారిని ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే చూశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో 1,250 కోట్లను మైనార్టీల అభ్యున్నతికి ఖర్చు చేశామని స్పష్టంచేశారు. విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను చూసి ప్రముఖులు మురిసిపోతున్నారని, ఇక్కడి దరిద్రులకు నచ్చడం లేదని అన్నారు. అధికారంలోకి వ స్తే ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్న మో దీ.. ఇప్పుడు ఆ ముచ్చటే మరిచిపోయారన్నారు.

## బిజెపి గెలుపు ఖాయం



**దుబ్బాక/సిద్దిపేట్, నవంబర్ 16, (అక్షరం న్యూస్)**

దుబ్బాక గడ్డపై బిజెపి గెలుపు ఖాయమని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి సుధా రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల పరిధిలోని శేరి పల్లి, బందారం, నర్సంపేట గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు కేటాయించినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఉప ఎన్నికల్లో రఘునందన్ రావు గెలిచాక మూడు సంవత్సరాల కాలంలోనే దుబ్బాక ప్రజల కోసం అసెంబ్లీలో కొట్లాడి పనులు చేయించారని పేర్కొన్నారు. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాలకు ఏ తరహాలో నిదులు వస్తున్నాయో మన దుబ్బాకకు నిధులు రావాలంటే మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, శ్రీశైలం, మధు, కరుణాకర్, భాను, వేణు, స్వామి, నరేష్, అనిల్, హరీష్, మహేందర్, మహేష్, రజనీకాంత్, శ్రీకాంత్, నాగరాజు, వినోద్, ప్రవీణ్, అరవింద్, కర్ణాకర్, భాను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.....

## డోర్ టూ డోర్ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ బాండ్లు అందజేత




**కరీంనగర్/సైదాపూర్,నవంబర్17(అక్షరం న్యూస్)**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అందించే ఆరు గ్యారంటీలని మాజీ జడ్పీటీసీ గుండారాపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు తెలియజేస్తూ,డోర్ టూ డోర్ ప్రచారం చేస్తూ ఆరు గ్యారెంటీ ల బాండ్లను ఇంటింటికీ అంద జేశారు.హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ చేతి గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని శుక్రవారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సైదాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి యాదగిరి,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అనగొని రవీందర్,సైదాపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోనగిరి సందీప్ కుమార్,ముఖ్య కార్యకర్తలు సామ ప్రసాద్ అనగోని శ్రీనివాస్,బొమ్మగాని రాజు,పూసల అంజి,నీర్ల మల్లేష్,నీర్ల వెంకటరాజ్యం, వేముల సాయికుమార్,గూళ్ళ సురేష్,గాదపాక కార్తీక్,బోళ్ల సమ్మయ్య,మద్ది పవన్,పైడిపల్లి రమేష్,దొనికెన రాజశేఖర్, పొడిశెట్టి రాజు,అనగోని సతీష్,అనగోని రవీందర్, పాల్గొన్నారు.సైదాపూర్ సోషల్ మీడియా వింగ్,బందారి శరత్ కుమార్ తదితరులున్నారు.

## ప్రజాపాలన కాంగ్రెస్ తోనే సాధ్యం

**ఆరు గ్యారెంటీలతో గడపగడపకు కాంగ్రెస్.**

**నర్సక్కపల్లి గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న ఎంపిటిసి బుర్ర దీప దేవేందర్ గౌడ్..**



**హనుమకొండ/ పరకాల /నవంబర్ 17, అక్షరం న్యూస్.**

పరకాల నియోజకవర్గం నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నర్సక్కపల్లి ఎంపీటీసీ బుర్ర దీపా దేవేందర్ గౌడ్. గ్రామంలోని గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని పరకాల నియోజకవర్గం లో ప్రజలందరూ స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ముందుకు వస్తున్నారని, ప్రజలందరి ఆదరాభిమానాలతో పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు జుంక జువ్వ కుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు తలగంప రాజు, గుర్రాల సాంబరెడ్డి, ఆవుల సుమన్, కోడపాక ఐలయ్య, తిప్పర్తి తిరుపతి రెడ్డి, బుర్ర సురేందర్, కేశిరెడ్డి రమణారెడ్డి, కేశిరెడ్డి కృష్ణారెడ్డి, ఆవుల రవికుమార్, ఆవుల రవీందర్, కిన్నర మల్లేశం, బత్తిని రవి, తలగంప రవి , కోడపాక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో కాంగ్రెస్ కు బిగ్ షాక్

**హనుమకొండ/అత్మకూర్, నవంబర్ 17, అక్షరం న్యూస్,**



పరకాలలో కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ ఎంపిటిసి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రజినికర్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారని ,పరకాల లో గులాబీ జెండా ఎగరడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాగుల చవితి వేడుకలు



సూర్యాపేట/నేరేడుచర్ల/నవంబర్17, (అక్షరం న్యూస్):- నాగుల చవితి పర్వదిన వేడుకలను శుక్రవారం నాడు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేకువజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి కుటుంబ సభ్యులతో నాగులపుట్ట వద్దకు తరలివచ్చారు. పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహిస్తున్నారు. నేరేడుచర్ల మండల పరిధిలోని భూర్గుల తండా గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీబృగు మాలికసోమప్ప సోమేశ్వర ఆలయం మరియు పట్టణంలోని శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో శుక్రవారం నాడు నాగులచవితి సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై నాగుపాము పుట్టకు భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్దంగా పాలు, కోడిగుడ్లు, పూలు పెట్టి పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుండి మహిళలు ఉపవాస దీక్షతో మొక్కుబడులు చెల్లించి పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని శివాలయాలు, పుట్టల వద్దకు వెళ్ళి మొక్కులు తీర్చుకున్నారు

# సజావుగా పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**సెక్టర్ అధికారులకు బి.ఎల్.ఓ. సూపర్వైజర్లకు,బి.ఎల్.ఓ. లకు పలు సూచనలు,ఆదేశాలు**

**రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ**

**పోలింగ్ కేంద్రాలలో కనీస మౌళికవసతుల కల్పన**

**పారదర్శకంగా ఇంటి వద్ద ఓటింగ్ 12 పూర్తి చేయాలి,ప్రణాళిక రూపొందించుకోవాలి అని ఆదేశాలులి**

**ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పులు అందేలా పటిష్ట కార్యాచరణ**

**ఓటర్ నమోదు శాతం పెరిగెల కృషి ,కార్యక్రమాల ఏర్పాటు సూచనలు**

**ఎన్నికల నిర్వహణపై ఎన్నికల పరిశీలకుల సలహాల ప్రకారం సంబంధిత అధికారులు నడుచుకోవాలి**





**జ్యోతి నగర్ నవంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పకడ్బంది ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల లిరిటర్నింగ్ అధికారి అరుణ శ్రీలి అన్నారు.శుక్రవారం,ఇ.డి.సి టి.టి.ఎస్ ఎన్టిపిసి ఆడిటోరియం హాల్ నందు రిటర్నింగ్ అధికారి,మున్సిపల్ కమిషనర్,ఎంపీడీవోలు, ఏ.అర్.ఒ.లు కలిసి సంబంధిత అధికారులతో ఎన్నికల నిర్వహణపై సెక్టర్ అధికారులకు,బి.ఎల్.ఓ. సూపర్వైజర్లకు, బి.ఎల్.ఒ. లకు సమావేశం నిర్వహించారు.రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ మాట్లాడుతూ,రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 263 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,ప్రతి పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు,నీటి సౌకర్యం,టాయిలెట్స్,విద్యుత్తు,పరిసరాలు, శుభ్రత,మెడికల్ క్యాంపు,దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు,తదితర అంశాలు ఏర్పాటు సెక్టార్ అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు సలహాలు,ఆదేశాలమేరకు,పోలింగ్ ప్రక్రియకి ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ,జిపిఎస్ కెమెరాలు,సిసి కెమెరాలు 24 గంటలు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సెక్టర్ అధికారులకు సూచించారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ ప్రణాళిక

రామగుండం నియోజకవర్గం లో గత ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదు అయిందని,ఈసారి పోలింగ్ శాతం పెరిగేల ప్రతి ఒక్కరు ప్రధానపాత్ర పోషించాలని తెలియజేశారు. పోలింగ్ శాతానికి సంబంధించి ఓటర్ స్లిప్పులను ప్రత్యేకంగా ఇంటింటికి వెళ్లి అందించాలని బిఎల్ఓ లకు ఆదేశాలు జారీ చేశారు. 17,18,19 తేదీలలో పంపిణీ కార్యక్రమం ముగించాలని తెలిపారు. ఈ సందర్భంగా మొదటి ఓటర్ స్లీప్ ను రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీ గారికి సంబంధిత బి.ఎల్.ఓ. సమావేశం మందిరంలో అందజేసీ,రిజిష్టర్ సంతకం,వివరాలు నమోదు చేయడం జరిగింది.ఓటర్ స్లిప్పుల పంపిణీ సమయంలో సంబంధిత ఓటరుకు మాత్రమే తన స్లిప్పు అందజేయాలని,అతను అందుబాటులో లేనియెడల వారి కుటుంబ సభ్యులకు మాత్రమే ఓటరు స్లిప్పులు అందజేసి, రిజిస్టర్ వివరాలు నమోదు చేసుకుని వారి సంతకం తీసుకోవాల్సిందిగా తెలియజేశారు.రిజిస్టర్లో ఇంటి వద్ద అందుబాటులోని ఓటరు జాబితా,నివాసం తరలించిన ఓటరు జాబితా,చనిపోయిన ఓటర్ యొక్క జాబితాను విభజించి, వివరంగా నమోదు చేస్తు, రోజువారీగా సాయంత్రం 4:00 వరకు ఆర్. ఒ. కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.ఓటు నమోదు శాతం పెరిగేలా నియోజవర్గ పరిధిలోని అన్ని స్కూలు,డిగ్రీ,పీజీ, కాలేజీలలో కార్యక్రమాలు,అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి,విద్యార్థులకు,విద్యార్థులు ద్వారా వారి తల్లిదండ్రులకు ఓటు హక్కు పై అవగాహన కలిగించి ఓటు హక్కు వినియోగించుకునెల,ఓటు నమోదు శాతం పెరిగేలా అవగాహన సదస్సు,చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి అని పేర్కొన్నారు.

భారత ఎన్నికల కమీషన్ 80 ఏళ్లు పై పడ్డ వృద్ధులకు,దివ్యాంగులకు ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం(12%ఐ%) నీ కల్పించిందని,రిటర్నింగ్ అధికారికి సదరు ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు స్వీకరించేవిధానాన్ని సంబంధిత బృందాలు వీడియోగ్రఫీతో కలిపి పంపుతారని,రాజకీయ పార్టీల ప్రతినిధులు సైతం హాజరు కావచ్చు అని తెలిపారు. మొత్తం రామగుండం నియోజకవర్గ పరిధిలో మొత్తం 331 మంది ఓటర్లు 12%ఐ% దరఖాస్తు చేసుకున్నారని, వీరందరి పోలింగ్ పూర్తయ్యాలా నియోజవర్గ ప్రాంతం మొత్తాన్ని 24 రూట్స్ గా విభజించి 24 బృందాలను ఏర్పాటు చేసినట్లు,పోలింగ్ సజావుగా జరిగేలా సూచనలు జారీ చేశారు.12%ఐ% పోలింగ్ కు సంబంధించి మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశామని,ఓటింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేసే సమయంలో,ఓటు గోప్యత పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని,ఇంటి వద్ద నుంచి సేకరించే ఓట్ల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిబంధనల మేరకు జరగాలని అన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటు విధానం

భారత ఎన్నికల కమిషన్ 13 రకాల అత్యవసర సేవా విభాగంలో పనిచేసే వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కల్పించిందని, వీరి కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఒక తేదీని నిర్ణయించి, ఆరోజు పోస్టల్ ఓటింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి భోజనం,రవాణా సదుపాయాలు కల్పించాలని అన్నారుఈ సమావేశంలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్,రామగుండం రిటర్నింగ్ అధికారి జే. అరుణ శ్రీ,ఏ.ఆర్.ఓ. లు కుమారస్వామి జ్యోతి మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. నాగేశ్వర్,ఎం.ఈ.ఓ. ,ఎం.పీ.డీ.వో.లు ,పి.డి. అర్బన్ మెప్మ- మీడియా నోడల్ అధికారి రజిని,స్వీప్ నోడల్ అధికారి స్వరూప రాణి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ విజయ్ సంబంధిత అధికారులు,తదితరులులి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు ఓటేస్తే మూడు గంటలే కరెంటు

**- బిఆర్ఎస్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం...**

**- ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్కు బిజెపికి లేదు...**

**- ఇంటింటి ప్రచారంలో మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్...**



**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 17/అక్షరం న్యూస్:-**

కాంగ్రెస్కు ఓటేస్తే మూడు గంటలే కరెంట్ అని బిఆర్ఎస్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ అన్నారు.శుక్రవారం నాడు మండలంలోని విలేజ్ కేసముద్రం గ్రామంలో కారు గుర్తుకు ఓటెయ్యాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముచ్చటగా మూడోసారి మానుకోట అభివృద్ధి ప్రదాత బానోత్ శంకర్ నాయక్ ను అధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు బహుమానంగా ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు కష్టాలు తప్పవన్నారు.ప్రజలను ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు.తెలంగాణ రాకముందు వ్యవసాయానికి కరెంటు,సాగు,తాగునీరు,పనులు లేక పస్తులుండలేక జీవనోపాధి కోసం వలస వెళ్లిన పరిస్థితిని ఆయన గుర్తు చేశారు.కానీ,తెలంగాణ సాధించాక ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో నేడు 24 గంటల కరెంటు,సాగు,తాగునీరు,ఉపాధి కల్పిస్తూ తొమ్మిదేళ్లుగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి,సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు.ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగునీరు అందిస్తూ, రైతులను రాజును చేశారని తెలిపారు.దీంతో వలస వెళ్లిన ప్రజలు తిరిగి వచ్చి సంతోషంగా జీవనం సాగిస్తున్నారన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని,అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తున్న సీఎం కేసీఆర్,బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలన్నారు.ఎన్నికల ముందు ఊకదంపుడు ఉపన్యాసాలు,అమలుకు నోచుకోని హామీలు ఇస్తూ గ్రామాల్లో ప్రచారం కోసం వచ్చే పార్టీలను తమ పాలనలో తెలంగాణకు ఏమి ఒరగబెట్టారో నిలదీయాలని పేర్కొన్నారు.ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చామని తెలిపారు.మానుకోట గడ్డ శంకర్ నాయక్ అడ్డా అని బిఆర్ఎస్ పార్టీ గెలుపు తధ్యమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సట్ల వెంకన్న,శంకర్,భారాస కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# ఎమ్మెల్యే చల్లాకు కెసిఆర్ తో అమరవీరుల జిల్లా ప్రకటించే సత్తా ఉందా

**బిఆర్ఎస్ కు ఓటు అడిగే నైతిక హక్కు లేదు...**

**భరతమాత రుణం తీర్చేందుకే బిజెపి పార్టీలోకి వచ్చాను.**

**తెలంగాణలో బిజెపి గెలవడం ఖాయం..**

**పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి.**




**హనుమకొండ/ పరకాల /నవంబర్ 17, అక్షరం న్యూస్.**

పరకాలను అమరవీరుల జిల్లాగా కెసిఆర్ తో ప్రకటించే సత్తా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఉందా అని ప్రశ్నించారు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి. పరకాల పట్టణంలోని బిజెపి పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురు బిక్షపతి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చని కెసిఆర్ కు ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. దళిత బంధు, బీసీ బంధు ,గృహలక్ష్మి పథకాలు ఇచ్చిన వారిని ఓటు అడగాలని ,ఇవ్వని వారిని ఓటు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్ ప్రభుత్వనికి లేదని హెచ్చరించారు. హుజురాబాద్ ఎన్నికల సమయంలో 100% దళిత బంధు ఇచ్చిన కేసీఆర్ పరకాలలో మా దళిత సోదరులకు వందశాతం దళిత బంధు ఇచ్చే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. మొదటగా దళిత ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేసిన కేసీఆర్ ఇప్పటికైనా దళిత ముఖ్యమంత్రిని ప్రకటించే ధైర్యం ఉందా అని అన్నారు. బిఆర్ఎస్ ,కాంగ్రెస్ దళిత, బిసి ముఖ్యమంత్రిని ప్రకటించే సత్తా లేని పార్టీలని ఒక బిజెపి పార్టీ మాత్రమే బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించిన ప్రజాస్వామ్య పార్టీ అని అన్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురించి మాట్లాడుతూ నీ ప్రచారానికి వచ్చే వారెవరు మీకు ఓటు వేయరని, పరకాలను అమరవీరుల జిల్లా ప్రకటించే అవకాశం కెసిఆర్ తో దక్కించుకొని పరకాల రుణం తీర్చుకోవాలని డిమాండ్ చేశారు. భరతమాత రుణం తీర్చుకునేందుకే బిజెపి పార్టీలో చేరానని నరేంద్ర మోడీ కారణ జన్ముడని గుర్తు చేశారు. నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలే పరకాలలో బీజేపీ జెండాను గెలిపిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధమయ్యారని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ లు మాట్లాడుతూ సామాజిక న్యాయం బిజెపితోనే సాధ్యమవుతుందని, మోడీ మానవతవాది అని, బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించి ప్రతి ఒక్కరికి సమన్వయం చేశారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి 2018 ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో అమలు చేశారా అని ప్రశ్నించారు. అమరవీరుల జిల్లా చేస్తారా... చేయరా...! అనే దానిమీద ఈరోజు జరిగే సమావేశంలో పరకాల ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. 2017లో టెక్స్టైల్ పార్కును బిజెపి ప్రభుత్వం పీఎం మిత్ర కింద ఇచ్చిన విషయం ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాల అభివృద్ధికి ముందుకు రాకుండా టెక్స్టైల్ పార్క్ కోసమని 9 లక్షలకు ఎకరం చొప్పున రైతుల భూమిని కొని రైతులకు అన్యాయం చేసిందని అన్నారు. టెక్స్టైల్ పార్క్ భూములు కోల్పోయిన వారికి ఇంటి స్థలం ఇంతవరకు ఇవ్వకపోవడం చల్ల ధర్మారెడ్డి అధర్మానికి నిలువెత్తు సాక్షమని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అని ఎన్నో ఆశలు చూపిన తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందించలేదని, ప్రజలు ఎవరు తెలంగాణ ప్రభుత్వాన్ని నమ్మట్లేదని ప్రజలందరూ వ్యతిరేకిస్తూ ప్రజాసంక్షేమ పార్టీ అయిన బిజెపి పార్టీని గెలిపించేందుకు సిద్ధమయ్యారని గుర్తు చేశారు. ఈ పత్రిక సమావేశంలో రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, మేకల రాజ వీరు, పట్టణ ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ దుబాసి వెంకటస్వామి,సీనియర్ నాయకులు చందుపట్ల జంగారెడ్డి,పిట్ట వీరస్వామి, ఉపాధ్యక్షులు నాగెల్లి రంజిత్, ఆకుల రాంబాబు, దంచనాల సత్యనారాయణ, జిల్లా కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి, జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ కాసగాని రాజ్ కుమార్,కృష్ణారెడ్డి,చెరుపల్లి సునీల్, ఒంటేరు వీరేష్,ఆకుల శ్రీధర్, గోనెల నరసింహ, బొచ్చు శీనుమాజీ వార్డు సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, , దార్నా నారాయణదాసు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో జన జాతర

**-రాహుల్ గాంధీ రోడ్ షో లో ప్రభంజనం ...**
**-తెలంగాణ తో మాకుంది రాజకీయ సంబంధం కాదు...రక్త సంబంధం**
**-ఇచ్చిన హామీలను పకడ్బందీగా నెరవేర్చేదే కాంగ్రెస్ పార్టీ..**
**- కెసిఆర్ ని ఇక ఇంటికి పరిమితం చేస్తాం రాహుల్ గాంధీ...**

**భద్రాద్రికొత్తగూడెం,మణుగూరు, నవంబర్17,(అక్షరంన్యూస్):**
మణుగూరు అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ లో ఉదయం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు భారీ సంఖ్యలో అంబేద్కర్ సెంటర్ చేరుకోవడంతో మణుగూరు పట్టణం జన సంద్రాన్ని తలపించింది అడుగడుగునా రాహుల్, రేవంత్, జై కాంగ్రెస్ నినాదాలతో మణుగూరు పట్టణం మారుమోగింది. ప్రతి పల్లె పట్టణం, గ్రామం అనే తేడా లేకుండా భారీ సంఖ్యలో అశేష జనవాహిని రాహుల్ గాంధీ కోసం ఆయన చెప్పే మాటల కోసం ఎదురుచూసింది. మండుటెండను కూడా లెక్కచేయకుండా అభిమానులు ప్రజలు మహిళలు రాహుల్ కోసం ఎదురు చూశారు మధ్యాహ్నం హెలికాప్టర్లో మణుగూరు చేరుకున్న ఆయన జూనియర్ కళాశాల నుండి ప్రజలకు అభివాదం చేస్తూ అంబేద్కర్ సెంటర్లో కార్నర్ మీటింగ్ కు చేరుకొని ప్రజలకు అభివాదం తెలిపి రాహుల్ గాంధీ మాట్లాడుతూ బీజేపీ, బి. ఆరె.స్, ఎం.ఐ.ఎం అన్నదమ్ముల పనిచేస్తున్నాయని పదేళ్లు తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని, పదేళ్లు దోచుకున్న పాలనకు అంతం పలికే రోజు వచ్చిందన్నారు.తెలంగాణతో మా కుటుంబానికి రాజకీయ సంబంధం కాదు అనుబంధం ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు.కేసీఆర్ అవినీతిని ప్రజలు అర్థం చేసుకున్నారని కాంగ్రెస్ తుపానులో ఈసారి కొట్టుకుపోక తప్పదని మీరు చదివిన స్కూల్, వేసిన రోడ్డు కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలో వేసిందేనని రాహుల్ గాంధీ గుర్తు చేశారు దొరల తెలంగాణ-ప్రజల తెలంగాణకు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయన్నారు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ 2014లో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని తెలిపారు తమ మొదటి లక్ష్యం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ప్రతి ఒక్క హామీని అమలు చేస్తామని కేసీఆర్ ప్రభుత్వంలో దోచుకున్న సొమ్మంతా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలకు పంచుతామని తెలిపారు ప్రజల ఆశీస్సులతో మొదట తెలంగాణలో తర్వాత కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేస్తామని తనని చూడటానికి వచ్చిన అన్నలకు అక్కలకు చెల్లెళ్లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు . ఈ సభలో పిసిసి ప్రచార కమిటీ కో- కన్వీనర్, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పోదెం వీరయ్య, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, పోలెబోయిన శ్రీవాణి, బట్ట విజయ గాంధీ, లతో పాటు భారీగా కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్..

**- బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు**
**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి..**




జఫర్ గడ్, నవంబర్17, అక్షరంన్యూస్ : జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని రేగడి తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బాలస్వామి, కోశాధికారి మోహన్,మండల యూత్ అధ్యక్షుడు శివ, కాంగ్రెస్ నాయకులు శేఖర్, అశోక్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు..బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కడియం ఫౌండేషన్ సభ్యులు బానోత్ రాజేష్ నాయక్, రేగడి తండా సర్పంచ్ పార్వతి రవి,ఎంపీటీసీ దేవేందర్, ఉప సర్పంచ్ దేవేందర్ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మూడవ సారి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ అవ్వడం ఖాయం అని అన్నారు. అదేవిధంగా ఈనెల 20వ తేదిన ముఖ్యమంత్రి కేసీఆర్ స్టేషన్ ఘనపూర్ కు వస్తున్న సందర్భంగా నియోజకవర్గం లోని నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలనీ కోరారు.

# కుటుంబ పాలనను అంతం చేయాలి - ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.

**- ఉద్యమకారులను విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం..**
**- కాంగ్రెస్ తోనే సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం...**
**- మలిదశ ఉద్యమకారుడు కొలిపాక వెంకన్న...**

**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 17/అక్షరం న్యూస్:-**
తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనను అంతం చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మలిదశ ఉద్యమకారుడు కొలిపాక వెంకన్న అన్నారు. శుక్రవారం నాడు మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి సమక్షంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు కొలిపాక వెంకన్న కాంగ్రెస్ గూటికి చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..తెలంగాణా ఉద్యకారులను విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణా ద్రోహులను అంటగట్టుకుని రాష్ట్ర సంపదను ఆంధ్రోళ్లకు అప్పజెప్పి తెలంగాణ ప్రజలను వంచించిన కేసీఆర్ కుంటుంబ పాలనను అంతం చేయాలన్నారు.పేపర్ లీకేజీ ల పేరుతో నిరుద్యోగల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు.పేపర్ లీకేజీ లపై కోర్ట్ లలో కేసులు వేస్తూ మద్యం షాపులపై ఎలంటి కేసులు వేయరన్నారు.విద్య వైద్యం పరిపాలనను గాలికి వదిలేసి రాచరిక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు.ప్రజలకు అందుబాటులో లేని ముఖ్యమంత్రి ప్రజలకు అవసరమా అని దుయ్యబట్టారు.నీళ్లు,నిధులు నియామకాల కోసం అమరుల సాక్షిగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం దగా చేస్తూ ఆర్థిక భారాన్ని ప్రజలపై మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ సబండ వర్గాల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని,తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్తోనే ప్రజా సంక్షేమం నెరవేరుతుందన్నారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందని,అమరులు కలలు కన్న తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కనబడుతుందన్నారు.ప్రజలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.బిఆర్ఎస్ కు ఓటు వేస్తే దొరల పాలనలలో మరో శ్రీలంకగా తెలంగాణ



ఆవిర్భవిస్తుందని తెలిపారు.ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమకారులు అనేక కేసుల పాలై ఆర్థికంగా నష్టపోయామని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ ద్రోహులను పక్కన పెట్టుకొని అనేక పదవులను ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులను,ప్రజలను ఇబ్బంది పెట్టిన బిఆర్ఎస్కు రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బుద్ధి చెప్పాలన్నారు.ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపాలన్నారు.తెలంగాణాను ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి బహుమానంగా మానుకోట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దామరకొండ ప్రవీణ్,చిలువేరు సమ్మయ్య గౌడ్,కదిర సురేందర్,గంజి శ్రీనివాస్ రెడ్డి,బట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు....

## ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ నాయకులు ప్రచారం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్17/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోఅయిజ పట్టణంలోని 19వ వార్డులో శుక్రవారం ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు 19వ వార్డు కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎన్ సాంబశివుడు అధ్యక్షతన ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని చెప్పడం జరిగినది. వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టల్ 6 గ్యారెంటీ పథకాలను చూసి కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని 19 వార్డులో అత్యధికంగా మెజార్టీ కాంగ్రెస్ పార్టీకి ఇస్తామని వార్డు ప్రజలు చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు మధు కుమార్ నాయకులుమహమ్మద్ అహ్మద్,పి కృష్ణ,రమేష్, ప్రవీణ్ మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వలస ఆదివాసి గ్రామం రాళ్లాపురాన్ని సందర్శించిన వనవాసి కళ్యాణ పరిషత్ అఖిల భారత మార్గదర్శకులు శ్రీమాన్ కొరిగింజ రామచంద్రయ్య



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 17**
వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయం విద్యార్థుల తల్లిదండ్రులను వనవాసి కళ్యాణ పరిషత్ అఖిల భారత మార్గదర్శకులు శ్రీమాన్ కొరిగింజ రామచంద్రయ్య వలస ఆదివాసి గ్రామాలలో పర్యటించారు. ముందుగా రాళ్లాపురం గ్రామాన్ని సందర్శించి వనవాసి కళ్యాణ పరిషత్ లో విద్యను అభ్యసించి హైదరాబాదులో ఎలక్ట్రికల్ రంగంలో విద్యను అభ్యసిస్తున్న సోడి సంతోష్ తల్లిదండ్రులను కలిసి ఆదివాసిల సంస్కృతి సంప్రదాయాలు జీవన విధానం మొదలగు విషయాలపై ఆదివాసీ లతో సమగ్రంగా చర్చించారు. అనంతరం వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయం విద్యార్థి సోడి సంతోష్ తల్లిదండ్రులను పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా సంఘటన కార్యదర్శి గొంది శోభన్ బాబు చర్ల వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయం సహ కారదర్శి గోగికార్ రామలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి పెట్టాలి -ఎలక్షన్ అబ్జర్వర్ గోపాలకృష్ణ

**హనుమకొండ/అత్మకూర్/ నవంబర్ 17,అక్షరం న్యూస్,**
పరకాల నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వర్ గోపాలకృష్ణ పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్, గూడెప్పాడ్, నీరుకుళ్ళ, కటాక్షపూర్ పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరైన తహసీల్దార్ సురేష్ కుమార్, ఆత్మకూరు సిఐ రవిరాజు లకు గోపాలకృష్ణ పలు సూచనలు చేశారు. మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక పెట్టాలని అన్నారు. ఆయా గ్రామాల వారిగా జనాభా గత ఎన్నికల్లో పోలింగ్ శాతం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ముందస్తుగా బైండోవర్ లు చెపట్టాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోని సమస్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అత్మకూర్ ఎస్సై రాజేష్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కుర్ర అశోక్ నాయక్


**నల్గొండ/ అడవిదేవులపల్లి/ నవంబర్ 17 /అక్షరం టౌన్ న్యూస్ :**
అడవిదేవులపల్లి మండలం జీలకర్ర కుంట తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు కుర్ర అశోక్ నాయక్ శుక్రవారం హైదరాబాద్ లో రేవంత్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారితోపాటు గొడుగు గోవర్ధనగిరి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నేనావత్ వాల్య నాయక్,లాల్సింగ్ నాయక్,మర్రి రమేష్, శ్రీను,రాజు,స్వామి నాయక్,రంగా నాయక్,మోహన్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## కాంగ్రెస్ మేనిఫెస్టోను చూసి కేసిఆర్ కు చలి జ్వరం పుట్టింది...

**- కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు తరాల వీరేష్...**

**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 17/అక్షరం న్యూస్:**
-కాంగ్రెస్ మేనిఫెస్టోను చూసి కేసీఆర్ కు చలి జ్వరం పుట్టిందని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు తరాల వీరేష్ అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు..తెలంగాణ ప్రజలకు అవసరమైన అన్ని 62 అంశాలను 42 పేజీలతో కూడిన అభయ హస్తం పేరుతో తెలంగాణ ఎన్నికల మేనిపెస్టోను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,సీఎల్పీ నేత బట్టి విక్రమార్క విడుదల చేశారని తెలిపారు.సీఎం కేసీఆర్,బీజేపీ పార్టీతో కలసి కాంగ్రెస్ పార్టీ పై ఎన్నికుట్రలు చేసిన కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపలేరన్నారు.బిజెపి బీఆర్ఎస్ రెండు గల్లీలో కొట్టుకుంటూ ఢిల్లీలో దోస్తానం చేసుకుంటాయన్నారు.ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ నిరంకుశ పాలన సాగిస్తున్నాడన్నారు.ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,ప్రాణాల విలువ తెలిసిన వ్యక్తి సామాన్యుడు బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి,మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ కు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల ప్రజలను కోరారు...




## అధిక సాంద్రత పత్తిసాగులో లాభాలు




**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )**
నవంబర్ 17: రైతులు అధిక సాంద్రత పత్తిసాగుతో అధిక దిగుబడులు సాధించి లాభాలను ఆర్జించవచ్చని శాస్త్రవేత్త బి. అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని రామన్నగూడెంలో శుక్రవారం అధిక సాంద్రత పత్తి సాగు పై రైతులకు ఏరువాక కేంద్రం భువనగిరి, కేంద్ర పత్తి పరిశోధన సంస్థ నాగపూర్ ఆధ్వర్యంలో అవగహనకల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తిసాగు ఎటువంటి నేలలోనై సత్తి సాగు చేసుకొవచ్చాని. ఎకరాకు సుమారు 9 నుండి 12 క్వింటాల దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులు పంటలు సాగు చేసి ఆర్థికంగా నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో ఆధిక సాంద్రత పత్తి సాగును రైతుల వద్దకు తీసుకొన్ని పరిచయం చేయడం జరిగిందని మండలంలోని రైతులు పత్తిసాగు చేసి అధిక దిగుబడులు సాదించాలని ఆయన అన్నారు. పత్తిసాగులో ఒకేసారి పూత, కాయలు రావడంతో పంటను ఒకే సారి ఏరుకోవాల్సి ఉంటుందన్నారు. వెంటనే పత్తి చెట్లను తొలగించి ఆరుతడి.. పంటగా రెండో పంటను సాగుచేసు కొచ్చాని దీని పై రైతులు అవగహనకల్లి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త రాజా మదుశేఖర్, వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి రాక విత్తన సంస్థ మేనేజర్ రాజిరెడ్డి, మనోజ్, వెం కటేశ్వర్లు, చంద్రశేఖర్, రైతులు రామక్రిష్ణారెడ్డి, వర్మిరెడ్డి, బాస్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గడపగడపకు బారాస పార్టీ



నల్గొండ /అడవిదేవులపల్లి/ నవంబర్ 17 / అక్షరం టౌన్ న్యూస్ : మండల కేంద్రంలోని అడవిదేవులపల్లి మరియు ఉల్సాయిపాలెం గ్రామాల్లో మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు విజయానికి కాంక్షిస్తూ గడపగడపకు కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను తెలుపుతూ రాబోయే ఎన్నికల్లో మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీ నాయక్ సర్పంచ్ కొత్తామారెడ్డి మరియూ బండి వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా కత్తెరమల్ల రమేష్ నియామకం



**జ్యోతి నగర్ నవంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీకి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కత్తెరమల్ల రమేష్ ని నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నియామక పత్రాన్ని కత్తెరమల్ల రమేష్ కు అందజేసి అభినందించారు.. పార్టీ సిద్ధాంతాల పట్ల ఆయనకున్న అంకితభావం మరియు నిబద్ధత జిల్లా కాంగ్రెస్ కమిటీ పెద్దపల్లిని బలోపేతం చేస్తుందని మరియు ప్రజలకు సేవ చేయడానికి మరియు ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడానికి కాంగ్రెస్ పార్టీ సంస్థ కృషికి దోహదపడుతుందని రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కత్తెరమల్ల రమేష్ తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**- గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఓటు అవగాహన ర్యాలీ**




**జఫర్ గడ్, నవంబర్17, అక్షరంన్యూస్ :**
ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం ఓటు హక్కు వినియోగించు కోవాలని తహసీల్దార్ ఆంజనేయులు అన్నారు.జనగామ జిల్లా జఫర్ గడ్ మండల కేంద్రంలో ని గ్రామ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటు అవగాహన ర్యాలీ గాంధీ సెంటర్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఓటరు అవగాహన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డబ్బు,మద్యం కోసం ఓటును అమ్ముకోవద్దని సూచించారు.ఈ సార్వత్రిక ఎన్నికల్లో నేను కచ్చితంగా ఓటు వేస్తాను. అనే నినాదంతో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ఓటర్లు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అనిల్ కుమార్, గ్రామంలోని యువకులు,వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులే హన్మంత్ షిండే గెలుపుకు పునాది





**మద్నూర్ / నవంబర్ 17(అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

జుక్కల్ బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో దూసుకోవెళ్లడం జరుగుతుంది. గ్రామాలలో ప్రజలు , కార్యకర్తలు హారతులతో , బ్యాండు బాజా భజనతిలతో ధూమ్ - ధామ్ గా ప్రచారాలు గ్రామ గ్రామాన ఇంటింటికి గడప గడప కు హన్మంత్ షిండే చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు , గ్రామాలకు సౌకర్యాలు, సదుపాయాలు కల్పించిన విషయాన్నీ గ్రామ గ్రామాన ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించడం జరుగుతుంది. శుక్రవారం రోజున బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి హన్మంత్ షిండే మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లరా , తడి హిప్పర్గా, ఖరాగ్ , మెనూర్, లచ్చన్ , సుల్తాన్ పేట్, షేకపూర్ తదితర గ్రామాలలో హన్మంత్ షిండే ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఆయా గ్రామాలలో హన్మంత్ షిండే గ్రామ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అన్ని వర్గాల వారి అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు, గ్రామాలలో మౌలిక వసతులు కాలుగే విధంగా అభివృద్ధి చేసిన విషయాన్నీ తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీల వారు లేని పోనీ మాటలు , తప్పుడు అపోహలు మోపడం జరుగుతుందని తెలిపారు. నేను అభివృద్ధి చేసిన పనులు మీ కండ్లరా కనబడుతున్నాయి కాబట్టి మీరు నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి విజయాన్ని అందించి అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని కోరారు. గత ప్రభుత్వం లో అభివృద్ధి పనులు లేక ఎక్కడ పడ్డ గొంగళి అక్కడే ఉండటం తో గ్రామాలలో మౌలిక వసతులు లేక ప్రజలు అనేక కష్టాలు పడ్డ విషయాన్నీ జ్ఞాపకం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ బంగారు తెలంగాణ గా మారడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల అభివృద్ధి పై ప్రత్యక దృష్టి వహించడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు మౌలిక వసతులు , సదుపాయాలు , గ్రామ అభివృద్ధి కొరకు పల్లె ప్రకృతి వనాలు , ప్రతి ఇంటి ఒక ఉద్యహన వనం లాగా ఏర్పడేటట్లు హరిత హారం మొక్కల ద్వారా ప్రకృతిని పెంపోదించడం జరిగిందని తెలిపారు. విద్యా, వైద్యం పై ప్రత్యక దృష్టి సారించి గ్రామీణ ప్రజలకు పార్టీ ద్వారా సేవాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఏరోడగానే 400 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు గ్రామాలలో లబ్ధిపొందిన వారి యొక్క వివరాలు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్, వితంతు పెన్షన్, వికలాంగులకు పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయ నిది, రైతు బందు , రైతు భీమా , అమ్మబడి తదితర సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న విషయాన్నీ గ్రామీణ ప్రజలకు తెలియజేయడం జరిగింది. నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి మరో సారి నాపైన నమ్మకం పెట్టి విజయాన్ని అందించి ఆశీర్వదించాలని హన్మంత్ షిండే ఓటర్లను కోరడం జరిగింది. ఎన్నికల ప్రచారం లో బి. ఆర్. ఎస్. అభ్యర్థి హన్మంత్ షిండే , పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్, మొహమ్మద్ పటేల్, గఫ్ఫార్, యం. కె. పటేల్, సుల్తాన్, మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు ధరస్వార్ సురేష్, మాజీ సూసైటీ చైర్మన్లు విజయ్ పాకాల్వార్, పండిత్ రావు పటేల్, మద్నూర్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ రామ్ పటేల్, శివ వాగ్మారె, శివ వాగ్మారె, తదితర కార్యకర్తలు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ ను మంచిర్యాల జిల్లాగా మార్చింది కేసీఆర్

- కారు గుర్తుకు ఓటు వేయాలి- మంచిర్యాలలో కేటీఆర్ రోడ్ షో
-మంత్రి కేటీఆర్ ప్రసంగం






**మంచిర్యాలబ్యూరో,నవంబరు18,(అక్షరం న్యూస్) :**

మంచిర్యాల జిల్లా మనుషులు మంచి మనసు గలవారని,అలిగిన గులిగిన మనోడు-మనోడేని ఈనెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకే ఓటు వేసి మంచిర్యాల శాసనసభ్యుడిగా దివాకర్ రావును గెలిపించాలని ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.ఆ క్రమంలో చూస్తే..ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో శుక్రవారం మంత్రి కేటీఆర్ రోడ్డు షోలో పాల్గొన్నారు.కాగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వెంకటేష్ నేత,జిల్లా పార్టీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ భానుప్రసాద్,ఎమ్మెల్యే దివాకర్ రావు,మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి ఆ రోడ్డు షోలో ఆయన వెంట ఉన్నారు.అయితే రెవెన్యూ డివిజన్ గా ఉన్న మంచిర్యాలను ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాగా అభివృద్ధి చేశారని తెలిపారు.అలాగే 2004 నుంచి2014 వరకు కాంగ్రెస్ తెలంగాణ ఇస్తానని వందల మందిని పొట్టన పెట్టుకుందని ఆయన ఆరోపించారు.కరెంటు కష్టాల గురించి కాంగ్రెస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదని మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు.ఆ తరుణంలో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రాగానే మంచిర్యాలలో ఐటి హబ్ ఏర్పాటు చేస్తామని,గోదావరి వరద నీరు కాలనీలలో చేరకుండా కరకట్టలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా కేసీఆర్ను ఎదుర్కొనేందుకు దేశంలోని పెద్ద పెద్ద నేతలు రాష్ట్రానికి దిగుతున్నారని,మేము వాళ్లకు భయపడమన్నారు.రాష్ట్ర ప్రజలను నమ్ముకున్నాం,కష్టపడి సాధించుకున్న రాష్ట్రాన్ని ఢిల్లీ నేతల చేతుల్లో పెట్టద్దని,రాష్ట్రం ఆగమవుతుందని ఆయన ప్రసంగించారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు- బిజెపి అభ్యర్థి ఎస్ కుమార్



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్ :-**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడే ప్రభుత్వం మోదీ ప్రభుత్వమని, త్వరలోనే ధర్మపురి గడ్డపై బిజెపి విజయం గ్యారెంటీ అని ధర్మపురి బిజెపి అభ్యర్థి ఎస్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. వెల్గటూర్ మండలం జగదేవ్‌పేట్, కుమ్మరిపల్లి, వెంకటాపూర్, బీర్సాని, స్తంభంపల్లి, వెల్గటూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశంలో మచ్చలేని పాలన కొనసాగిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ,ప్రపంచ దేశాలకే ఆదర్శ ప్రధానిగా నిలిచారని ఎస్ కుమార్ అన్నారు. ఎలాంటి అవినీతి, ఆశ్రిత పక్షపాతం లేకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మోదీ ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేడవేని శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, రాష్ట్ర స్వచ్ఛభారత్ కన్వీనర్ మంచే రాజేష్, అసెంబ్లీ కో-కన్వీనర్ బండారు లక్ష్మణ్, వెల్గటూర్ మండల అధ్యక్షులు గోపతి జనార్ధన్,ఎండపల్లి మండల అధ్యక్షులు రావు హన్మంతరావు, బిజెవైఎం జిల్లా కార్యదర్శి ఈర్ల నవీన్, సీనియర్ నాయకులు బండారి రాజేందర్, జగదేవ్ పేట బూత్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులలో చైతన్యం రావాలి.

ప్రజా పార్టీ అభ్యర్థి కొండపల్లి రాములు




**శేరిలింగంపల్లి నవంబర్ 17 అక్షరం ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం లో బహుజనులు చైతన్యవంతంగా మారకపోతే ఎన్నేళ్ళు అయిన రాజ్యాధికారం దక్కించుకోవడం అసాధ్యమని బహుజన ముక్తి పార్టీ, ప్రజా పార్టీ బలపరిచిన అభ్యర్థి కొండపల్లి రాములు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పేదరికం గణనీయంగా పెరిగిందని అన్నారు. కార్పొరేట్ శక్తులు, బడా పారిశ్రామికవేత్తలు మునుపెన్నడు లేనంతగా కోటీశ్వరులుగా మారారని ధనికులకు, పేదలకు మధ్య వ్యత్యాసం అమాంతంగా పెరగడం ఆందోళన పరిణామన్నారు, ఈ నేపథ్యంలో జరుగుతున్న ఎన్నికలు సమాజ స్థితిగతులను మార్చేవుగా మారాయన్నారు ఓటర్లు వ్యక్తితో ఓటేసి బహుజనుల ప్రయోజనాలకు కృషి చేస్తున్న బహుజన ముక్తి పార్టీని గెలిపించాలని కోరారు. రాష్ట్రానికి అత్యధిక ఆదాయం ఇస్తున్న శేర్లింగంపల్లి నియోజకవర్గం లో కూడు, గూడు లేని నిరుపేదల అధికంగా ఉన్నారని వారందరూ ప్రయోజనాల కోసం పోరాటం చేస్తానన్నారు అచ్చంపేట నియోజకవర్గంలో అత్యంత పేదరికం తాండవిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పౌష్టికాహారం లోపంతో చాలామంది అనారోగ్యాలు బారిన పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓటర్లు ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు నిరుపేదలకు కూడు గూడు కోసం నిరంతరంగా పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. తనకు టికెట్ కేటాయించిన దాసరి అజయ్ కుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

## జోరుగా కొనసాగుతున్న ఇంటింట కారు ప్రచారం

-కారు స్పీడ్ పెంచిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయకులు




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్17/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోరెండో రోజు జోరుగా కొనసాగుతున్న ఇంటింట కారు ప్రచారం కారు స్పీడ్ పెంచిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయకులు. అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఆయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నరసింహులు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం ప్రజలతో బిఅర్ఏస్ నాయకులతో అభిమానులతో భారీ ఎత్తున ఇంటింటికి వెళ్లి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనేక అభివృద్ధి సంక్షేమాలు పథకాలను ఆడపడుచులకు కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్, రైతులకు రైతుబంధు, రైతు బీమా వృద్ధులకు, వికలాంగులకు భరోసా పింఛన్లు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ త్రాగునీరు మొదలగు ఎన్నో పథకాలను ఇంటింటికి వెళ్లి ఈ పథకాలను ప్రజలకు వివరిస్తూ మన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వమే మళ్ళీ రావాలని మళ్లీ అభివృద్ధిని సాధించుకుందామని అన్నారు. అలాగే అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన అలంపూర్ నియోజకవర్గ బిఅర్ఏస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకొని అలంపూర్ నియోజకవర్గాన్ని మొత్తాన్ని మరింత అభివృద్ధి సాధించుకుందాని ప్రజలకు ప్రజలకు,పట్టణం యువకులకు తెలియచేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ అయిజ మున్సిపాలిటీ చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ మాల నరసింహులు,సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూధన్ రెడ్డి,

రైతు సంఘం అధ్యక్షుడు మేకల నాగిరెడ్డి,14వ వార్డు కౌన్సిలర్ సీఎం సురేష్,7వ వార్డు భాగ్యలక్ష్మి చాకలి హుసేన్,17వ వార్డు కౌన్సిలర్ శశికళ,18వ వార్డు కౌన్సిలర్ చాకలి నరసింహులు,2వ వార్డు కౌన్సిలర్ జులేఖ బేగం ఖాజా,తుపత్రాల కౌన్సిలర్ ఆంజనేయులు,1వ వార్డు కౌన్సిలర్ సువర్ణ ఆంజనేయులు,13వార్డు కౌన్సిలర్ పూజారి వెంకటేష్,8వ వార్డు కౌన్సిలర్ సరళ పావని వెంకటేష్,బి అర్ ఏస్ టౌన్ ప్రెసిడెంట్ ఎండీ మైబూ పాషా,అలంపూర్ నియోజకవర్గ బిఅర్ఏస్ సీనియర్ నాయకులు,రంగు శ్రీధర్,పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల జనార్దన్ రెడ్డి,కో ఆప్షన్ నెంబర్ ఉండే కారి మల్లయ్య,బిఅర్ఏస్ సీనియర్ నాయకులు జమాలుద్దీన్,మాజీ వైస్ చైర్మన్ నాగన్ గౌడ్,అడ్వకేట్ వేమ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మురళి, మాజీ కౌన్సిలర్ రాజు నారాయణ,లక్ష్మన్న,నేసా వెంకటేష్,బిఅర్ఏస్ పార్టీ సీనయర్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు,అభిమానులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొని ఇట్టి ప్రచారని విజయవంతం చేశారు.



## ఎమ్మెల్సీ ను కలిసిన 13వ వార్డు వాసులు




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్17/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోకర్నూల్ లో ఎమ్మెల్సీ నివాసంలో మర్యాదపూర్వకంగా ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి ని కలిసిన అయిజ మున్సిపాలిటీ 13వ వార్డు యువత ఆర్ చరణ్ రెడ్డి, ఆర్ కృష్ణ, ఆర్ రంజిత్ కుమార్, ఆర్ భరత్ కుమార్ మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కలిశారు.అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ పార్టీ కొరకు వార్డులలో నిరంతరం పార్టీ చేస్తున్న పథకాలపై వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని వార్డులో అందరూ మమేకంగా ప్రచారం కొనసాగించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు మేకల నాగిరెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగు శ్రీధర్, కౌన్సిలర్ సీఎం సురేష్, 13 వ వార్డు వాసులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## చెన్నూరు బిజెపి అభ్యర్థి దుర్గం అశోక్ ఆర్కేపిలో విస్తృతంగా ప్రచారం

200-మందితో వాడవాడల ఎన్నికల జోరు



**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,నవంబరు17, (అక్షరం న్యూస్)**

: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ లో శుక్రవారం చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ పార్టీ కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ క్రమంలో చూస్తే.. బిజెపి అభ్యర్థి రామకృష్ణాపూర్ చేరుకోగానే ఆ పార్టీ కార్యకర్తలు ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.ఆ నేపథ్యంలోనే దాదాపు 200 మంది కార్యకర్తలతో ఆరోజు పట్టణంలోని శివాజీ నగర్,సూపర్ బజార్,మల్లికార్జున్ నగర్,కాకతీయ కాలనీలోని ప్రతి ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ బిజెపి యొక్క పరిపాల గురించి క్లుప్తంగా వివరించారు.కాగా చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆయనకు ఓటు వేసి గెలిచినట్లయితే ప్రజలకు అందుబాటులో ఉండటమే కాకుండా ప్రజలకు నిత్యం సేవలందిస్తామని తెలిపారు.ఆ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కళాధర్,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు మాస్ సత్యనారాయణ,బంగారి ప్రసాద్,బిజెపి బీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు పాల రాజయ్య,బిజెపి సీనియర్ నాయకులు కుమ్మరి రామ్ కిషోర్,ఓరుగంటి సాయి,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంతోష్ రామ్,బిజెపి నాయకులు వైద్య శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ వెంకన్న వారసుడిగా మీ ముందుకు వచ్చాను.. ఆశీర్వదించండి

ఒక్క అవకాశాన్నిచ్చి పువ్వు గుర్తుపై ఓటేయండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..
హుస్నాబాద్ బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తి



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 17 (అక్షరం న్యూస్):**

నిరంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన నా తండ్రి బొమ్మ వెంకన్న వారసుడిగా మీ ముందుకు వచ్చాను.. నన్ను ఆశీర్వదించండి... ఒక్క సారి అవకాశమిచ్చి పువ్వు గుర్తుపై ఓటేసి గెలిపించండి.. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా.. డబుల్ ఇంజన్ సర్కార్ తో జరిగే అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందరికీ అందిస్తా.. అంటూ హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తి అన్నారు. కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లబుచ్చే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించి, ప్రజా సంక్షేమం, సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోన్న బిజెపికి ఘన విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్, గాంధీనగర్, కొప్పూర్, విశ్వనాథ కాలనీ, భీమదేవరపల్లి గ్రామాల్లో బిజెపి మండలాధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన హామీలు అమలు చేయకపోగా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు ను కూడా పక్కదారి పట్టించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వచ్చిన నిధులను నిర్దేశించిన ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా ఖర్చు చేసి అసలు నిధులే రాలేదని ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కెసిఆర్, ఆయన ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. స్వాతంత్ర్య వచ్చినా నాటి నుంచి దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కొత్త పథకాల రూపంతో మోసం చేసేందుకు సిద్ధమైందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో వస్తూ మరోసారి మోసం చేసేందుకు వస్తోన్న బిఆర్ఎస్, కాంగ్రెస్లకు తగిన బుద్ధి చెపుతూ, బిజెపికి ఘన విజయం అందించాలని శ్రీరామ్ చక్రవర్తి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల కుమారస్వామి, తీగల రాజు, అంబీర్ కవిత, నోముల బిక్షపతి, ఐలన్న తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 17(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కృతిక కార్యమాలలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలాలంతా ప్రేమతో పిలిచే చాచా నెహ్రూ పుట్టినరోజు గురించి ఉపాద్యాయులు విద్యార్థులకు వివరించారు. పిల్లల పట్ల ఆయనకు ఉన్న అమితమైన ఇష్టంతో దేశానికి ప్రధానిగా ఉన్నప్పటికీ ఎక్కడికి వెళ్ళినా పిల్లలను ఆప్యాయంగా పలకరించేవారని తెలిపారు. పిల్లలను దగ్గరకు తీసుకునేవారు...పిల్లలంతా ఆయనను చాచా నెహ్రు అని పిలిచేవారని అన్నారు. ఆయనకు గులాబీ పువ్వులు అంటే ఎనలేని మక్కువ. దీంతో ఆయనకు గులాబీ పువ్వులను ఇచ్చి మరీ పిల్లలు ఆయన చుట్టూ చేరేవారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు సుధారాణి, ప్రియదర్శిని, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## వచ్చేది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వమే..

- పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి...
- శీనన్న భారీ మెజారిటీ కోరుతూ కోనాయిగూడెంలో గడపగడపన ప్రచారం....
- హస్తం గూటికి బీఆర్ ఎస్ వార్డు సభ్యురాలు ఉపేంద్రమ్మ..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 17 అక్షరం న్యూస్ :/

నిరంకుశ బీఆర్ఎస్ సర్కార్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఈసారి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వానికే పట్టం కడతారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. పాలేరు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ శుక్రవారం రాత్రి కోనాయి గూడెంలో గడపగడపకూ వెళ్లి ముమ్మర ప్రచారం చేశారు. సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూత అనే ఆరు గ్యారెంటీలతో అర్హులందరికీ లబ్ధి చేకూరుతుందని అభయమిచ్చారు.బీఆర్ఎస్ కు వీడ్కోలు కోనాయిగుడెం వార్డు సభ్యురాలు మేకల ఉపేంద్రమ్మ , ఉపేందర్ దంపతులుబీఆర్ఎస్ ను వీడారు. ప్రసాద్ రెడ్డి వీరికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. స్థానిక సీపీఎం నాయకులు కొండపల్లి శేషయ్య కూడా హస్తం గూటికి చేరారు. ఈ ప్రచారంలో ఎంపీపీ వజ్జా రమ్య, సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, ఎంపీటీసీ రే గూరి వాసవి, బోదుల బండ ఎంపీటీసీ కట్టెకోల సుధాకర్, నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, వెన్నెపూసల సీతారాములు, పాకనాటి కన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్పురావాలంటే హస్తం గుర్తు పై ఓటేయ్యాలి.. పొంగులేటి.

- దొరలరాజ్యంకు ఫుల్?స్టాప్? పలకాలి...
- అధికారంలోకి రాగానే ఎకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ...
- ఖమ్మం రూరల్? మండల ప్రచారంలో పాలేరు కాంగ్రెస్? అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 17 అక్షరం న్యూస్:/

రాష్ట్రంలో మార్పు రావాలంటే బీఆర్?ఎస్?ను ఓడించేందుకు కాంగ్రెస్? గుర్తు హస్తం గుర్తు పై ఓటేసి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, కాంగ్రెస్? తెలంగాణ ఇస్తే కేసీఆర్? దొచుకొని తినడం మొదలుపెట్టాడని అటువంటి పందికొక్కైన కేసీఆర్?ను ఇంటికి పంపాల్సిన సమయం అసన్నమైందని పాలేరు కాంగ్రెస్? అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం రూరల్? మండలం ఆరెకోడు, ఆరెకోడుతండా తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరల పరిపాలనకు, దోపిడీ పరిపాలనకు,ఇందిరమ్మ రాజ్యానికి జరుగుతున్న యుద్ధం అని అన్నారు. గతంలో జరిగిన ఎన్నికలకు ఈ ఎన్నికలకు పూర్తి బిన్నంగా ఉంటాయన్నారు. మన నీళ్లు,నిధులు, నియమాకాల కోసం జరుగుతున్నాయన్నారు. ఆనాడు ఉద్యమం చేశామని చెపుతున్న ఈ ప్రబుద్ధుడు ప్రజలను విస్మరించి సంపాదనే ఎజెండాగా పెట్టుకున్నాడని విమర్శించారు. 2014 కు ముందు కేసీఆర్ ఆస్థులెంత ఇప్పుడు ఆస్తులు ఎంత ప్రజలు ఆలోచించాలన్నారు. ఎంతో మంది పోరాట ఫలితంగా తెలంగాణ వస్తే ఈనాడు కేవలం ఒక్క కల్వకుంట్ల కుటుంబానికే తెలంగాణ వచ్చిందా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని 10 ఏళు గా నిరుద్యోగులు ఎదురు చూశారని కానీ నోటిఫికేషన్?లు రద్దు, పేపర్? లీకేజీలతోనే సమయాన్ని గడిపి నిరూద్యోగులతో చలగాటం ఆడుకున్నాన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు అయితే రాలేదు కానీ కేసీఆర్ కుటుంబం లో మాత్రం ఆరు ఉద్యోగాలు సంపాదించుకున్నారని ఎద్దేవా చేశారు. దీనికి పులిస్టాప్ పెట్టే సమయం ఆసన్నమైందని, ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రజా పరిపాలన కోసం హస్తం గుర్తుపై ఓటేసి మంచి మెజారిటీ తో గెలిపించాలన్నారు. గత ఎన్నికల్లో 14 రోజుల ముందు పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థికి బీఫామ్ ఇస్తే ఆనాడు పొత్తులో ఉన్న పార్టీలు గెలిపించాయని, గెలిచిన మూడు నెలల్లోనే ఆయన అధికార పార్టీలోకి జంప్ చేశారన్నారు. ప్రజలు ఎందుకు పార్టీ మారారు అని అడిగితే అభివృద్ధి కోసం మారిన అని చెప్పారని అభివృద్ధి మాత్రం నిల్?.. దొపిడి మాత్రం ఫుల్? లాగా ఉందని ఎమ్మెల్యే పనితీరు అని విమర్శించారు. మీ గ్రామాలకు ఎన్ని డబుల్ బెడ్ రూం ఇళ్ళు, దళిత బందు,కొత్త రేషన్ కార్డులు ఇచ్చారని ప్రజలను ప్రశ్నించారు.. ప్రజలందరి సమస్యలు పరిష్కారం కావాలంటే హస్తం గుర్తుకు ఓటేసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపి ఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, దండి సురేష్ రాయల నాగేశ్వరరావు చరణ్ రెడ్డి స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.



## కామంచికల్ గ్రామపంచాయతీలో సిపిఐ కాంగ్రెస్ కార్యకర్తలు ముమ్మర ప్రచారం...

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 17/ అక్షరంన్యూస్ :/

పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలో కామంచికల్ ముత్యాల గూడెం పాటి వారి గూడెం గ్రామాలలో కాంగ్రెస్ సిపిఐ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి విజయం ఆకాంక్షిస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇందిరమ్మ రాజ్యం ద్వారానే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. గ్రామంలో అధిక సంఖ్యలో కార్యకర్తల పాల్గొని ఇంటింటికి కాంగ్రెస్ మేనిఫెస్టోలను ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించడం జరిగింది. హస్తం గుర్తు పైన ఓటు వేసి శ్రీనివాస్ రెడ్డితో గెలిపించగలరని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ కాంగ్రెస్ కార్యకర్తల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పాలేరులో గులాబీ జెండా ఎగరేస్తా..కందాల

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 17/ అక్షరం న్యూస్ :/ బిఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి తిరుమలయ పాలెం మండలంలో జూపేడ బీరులు బంధం పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షులు జనక వెంకటేశ్వర్లు, మాట్టే యలేందర్, నిమ్మల నర్సింహారెడ్డి తో పాటుగా 12 కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని, కెసిఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారన్నారు. రైతుబంధు, రైతు బీమా కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ దళిత బందు బీసీ బందు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ గారి కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయకు అందిస్తామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని ఆసరా పింఛన్లను ఐదువేలకు వికలాంగుల పింఛను 6వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతోపాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామన్నారు.కావున ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోఎంపీ నామా నాగేశ్వరరావు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ,మాజీ మంత్రి వర్యులుసంభానిచంద్రశేఖర్ పాలేరు నియోజకవర్గ ఎన్నిక సమన్వయకర్తలు మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి,బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ తదితరులపాల్గొన్నారు.

## అవినీతి భూకబ్జాలు లేని ఖమ్మం కోసం కాంగ్రెస్ ని గెలిపించాలి. తుమ్మల..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 17/ అక్షరం న్యూస్ :/

ఖమ్మం పట్టణ టేకులపల్లి లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ప్రాంత కాంగ్రెస్, టిడిపి, సిపిఐ, నాయకులు రడం సురేష్ గౌడ్ సిహెచ్ విప్లవ కుమార్ అనిల్ సమీరా చాందిని రాజు ఆధ్వర్యంలో తుమ్మల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఏర్పాటుచేసిన ర్యాలీలో పాల్గొన్న ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాసిరకం ఇళ్ళు కట్టినందుకు ఓట్లు వేయాలా పోలీసులతో బెదిరించి నందుకు ఓట్లు వేయాలా రాజకీయాలు మర్యాదగా గౌరవంగా చేయాలి చేసిన అభివృద్ధి పనులు చెప్పి ఓట్లు అడగాలి కానీ అరాచకం తో కాదు అభివృద్ధి పనులు చేసిన వాళ్లకు ప్రజలు పూలు వేస్తారు బెదిరించి ఓట్లు అడిగితే చెప్పులతో మహిళలు కొడతారు డబల్ బెడ్ రూం ఇళ్ళు కమీషన్ల కోసం నాసిరకంగా కట్టారు.పోలీస్ బెదిరింపులు లేని అవినీతి భూ కబ్జాలు లేని ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని తుమ్మల గారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ పాటు పట్టణ కాంగ్రెస్, టిడిపి,సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## పాలేరులో బహుజన పాలన సాధిద్దాం ఆధిపత్య పాలను ఓడిద్దాం.... అల్లిక..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ నవంబర్ 17/ అక్షరం న్యూస్ :/ బహుజన సమాజ్ పార్టీ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ అల్లిక వెంకటేశ్వర యాదవ్ పాలేరు విముక్తి యాత్రలో భాగంగా శుక్రవారం కొంగరా, కచరాం, రాయిగూడెం, బుద్ధారం, ముతాపురం గ్రామాలు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని తనను ఆశీర్వదించాలని తెలిపారు. పాలేరులో బహుజన పాలన సాధించే దిశగా ప్రజలందరూ ఏనుగు గుర్తుపై ఓటు వేయాలని అన్నారు. బహుజన సమాజ్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఖమ్మం జిల్లానాయకులు పీసీ వీరస్వామిబుర్ర ఉపేందర్, ఉప్పల మంజుల, అనిత నియోజకవర్గం నాయకులు ఎన్నబోయిన రమేష్, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ స్వేరో బచ్చలకూరి తొల్ల వీరస్వామి ఊటుకూటి రమేష్ కనకారావు,బొడ్డుబాబురావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వారంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఎన్ని గ్యారెంటీలు ఇచ్చినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 17/అక్షరం న్యూస్: తెలంగాణలో వారంటీ లేని కాంగ్రెస్ పార్టీ ప్రజలను మధ్య పెట్టడానికి ఎ న్ని వారంటీలు ఇచ్చినా అధికారంలోకి వ చ్చేది బి.ఆర్.ఎస్ ప్రభుత్వమేననీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేం దర్ అన్నారు శు క్రవారం ఆయన నియోజ కవర్గంలోని రామారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లోఇంటింటి ప్రచారంనిర్వహించారు పార్టీ శ్రేణులు, వివిధ గ్రామాలకు చెందిన మహిళలు బోనాలతో డప్పు చప్పుళ్లతో మంగళ హారతులతో ఆయనకుజన నీరా జనం పలుకుతూ పెద్ద ఎత్తున ఘన స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంటీ లేని కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టడానికి ఎన్ని గ్యారంటీ లను ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బి ఆ ర్ ఎస్ కె పట్టం కడతారని అన్నారు తెలం గాణ రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు కాంగ్రె స్ కు ఎన్నో ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో మంచినీరు, కరెంటు, మౌలిక సదుపాయాలతో తెలంగాణ ప్రజలు తల్లడి ల్లిపోయారని అన్నారు ఆచరణకు సాధ్యం కానీ హామీల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా ద క్కకుండా ప్రజలు తగిన రీతిలో తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని తెలిపారు. బాధ్య తాయుతమైన బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో తోనే ప్రజలకు భరోసా ఉంటుందని ఆయన అన్నారు తన ను మరోసారి ఆదరించి అవ కాశం కల్పిస్తే ఎప్పటిలాగే అందుబాటులో ఉండి కేసీఆర్, కేటీఆర్ ల సహకారంతో ఎ ల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం లో ముందుకునడిపిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## మణికొండలో ఇంటింటికి కాంగ్రెస్ నాయకుల ప్రచారం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 17/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ శివపురి కాలనీ, లక్ష్మి నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ మద్దతుగా కాంగ్రెస్ నాయకులు కిరణ్ ప్రచారం చేసారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ఈ సారి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజల వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారు. రాజేంద్రనగర్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అందుకే అందరి చూపు కాంగ్రెస్ వైపు ఉందన్నారు. ప్రతిఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ కు మద్దతుగా హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పురుషోత్తం, శ్వేతా , లావణ్య, మాజీ వార్డ్ మెంబర్ సంఘం ప్రవీణ్, సాయి రెడ్డి, ఎంపిటిసి రాజు, వడ్డెరి శివ, శివారెడ్డి, మహిళ అధ్యక్షురాలు కార్యకర్తలు శ్రీనివాస్ చారి, విట్టల్ రెడ్డి, జగదీష్ , ఇంద్ర, ప్రభావతి, సావిత్రి, శీను, రాజ్నాథ్, చిరు, సుబ్బారెడ్డి , శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు..



మహబూబాబాద్/ పెద్ద వంగర/ నవంబర్17/అక్షరం న్యూస్/. మండలం లోని వడే కొత్తపల్లి గ్రామంలో శు క్రవారం నాడు కాంగ్రెస్ పార్టీలోకి కొత్తపల్లి, భీమ్లా తండా, భద్రతండకు చెందిన 200 కుటుంబాలు బి ఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో ఝాన్సీ రెడ్డి సమక్షంలో, సర్పంచ్ నెమరు గొమ్ముల ప్రవీణ్ రావ్ ఆధ్వర్యంలో చేరారు. వారిని ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేము ఆస్తులు కూడా పెట్టుకోవడానికి రాలేదు. ఈదగా కోరు దయాకర్ చేస్తున్న ఆగడాలు చూసి నేను పుట్టిన గడ్డకు, నా ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే వచ్చామని ఎవరిని ప్రలో బాలకు గురిచేసినా ఈసారి పాలకుర్తిలో ఎగిరేది కాంగ్రెస్ జెండా అని అన్నారు. మనం ఒక పర్వతాన్ని ఢీకొడుతున్నామని ఆ పర్వతాన్ని పర్వతగిరికి పంపుదామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, మాజీ జెడ్ పి ఫ్లోర్ లీడర్ నెమరుగమ్ముల ప్రవీణ్ రావు, కాంగ్రెస్ నాయకురాలు నెమరుగమ్ముల శైలారావు, మాజీ పీఏసీస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి,కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలం

### మద్యం షాపులను తొలగించాలని డిమాండ్ చేసిన నిరుడు శేఖర్ ముదిరాజ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 17/ అక్షరం న్యూస్ : ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కిష్టానగర్ కాలనీవాసులు అన్నారు. స్థానికంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో విఫలమవుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు కాలనీవాసులు మాట్లాడుతూ స్థానికంగా అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నారని ఫిర్యాదు చేసిన వారం రోజులకు నోటీసులు ఇచ్చారని, వారం రోజులకు నోటీసు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. బండ్లగూడ శిశు మందిర్ పాఠశాల ప్రాంతంలోని కృష్ణానగర్ కాలనీ ప్రధాన రహదారిపై కొత్తగా వైన్ షాప్ ను ఏర్పాటు చేసేందుకు భారీ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవన్నారు. ఇంటర్నేషనల్ పాఠశాలతో పాటు స్థానికంగా బస్తీలు ఉన్నాయని, ఈ ప్రాంతంలో వైన్ షాప్ వద్దని పలు కాలిన చెందిన ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేశారన్నారు. అధికారులు నిర్మాణాన్ని అడ్డుకునే బదులు దాన్ని ప్రోత్సహిస్తూ పనులు జరిపించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేవలం నోటీసు అందించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి వెంటనే అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని కోరుతున్నారు.

### కాలనీవాసులకు అండగా నిలుస్తాం : బిజెపి నాయకులు

కృష్ణానగర్ కాలనీ ప్రజలతో పాటు స్థానిక ప్రాంతాలకు చెందిన కాలనీలు అపార్ట్మెంట్ వాసులకు ఇబ్బందికరంగా మారిన వైన్ షాప్ అనుమతులను వెంటనే రద్దు చేయాలని కార్పొరేషన్ బిజెపి సీనియర్ నాయకుడు కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ సూచించారు. అనుమతులు లేకుండా నిర్మాణాన్ని చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల పక్షాన తాముంటామని వైన్ షాప్ కు వ్యతిరేకంగా న్యాయపోరాటం సైతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఓటు హక్కును సద్వినియోగించుకొని సరైన నాయకున్ని ఎన్నుకోవాలి

### మణికొండ బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంగం శ్రీకాంత్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 17/ అక్షరం న్యూస్ : ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంగం శ్రీకాంత్ అన్నారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ఓటు హక్కును సరైన విధంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో ప్రజాస్వామ్యానికి దిక్సూచి అయిన ఓటును వినియోగించుకోవటం ప్రజల ప్రధాన కర్తవ్యమని వ్యాఖ్యానించారు. అప్పుడే దానికి సార్థకత ఉంటుందన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు వచ్చే ఎన్నికలు అభివృద్ధి అనేది విలువైన ఓటు పైనే ఆధారపడి వుంటుందని, ఒక్క రోజు విలువైన సమయాన్నీ కేటాయించి ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును పాలనాబివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు తెలంగాణ ఎలా ఉన్నది ప్రస్తుత తెలంగాణా ఏ విధంగా అభివృద్ధి చెందిందో ఒక్క సారి ఆలోచించాలన్నారు. ఈ ఎన్నికల్లోనూ బీఆర్ ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు.

# బీజేఎంసీ కార్యాలయంలో అధికారులతో సమావేశమైన కమిషనర్




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 17/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాదారణ ఎన్నికలకు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. శుక్రవారం ఓటర్ ఇన్ఫర్మేషన్ స్ల్పిప్ పంపిణీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వీప్ ఆక్టివిటీ నోడల్ ఆఫీసర్ కమిషనర్ ఆధ్వర్యంలో బీజేఎంసీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బీఎల్ ఓలు స్వయంగా ప్రతి ఇంట్లోకి వెళ్లి సంబంధిత ఓటర్ కు మాత్రమే ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ ను ఇవ్వాలన్నారు. మరణించిన, మైగ్రేట్ అయిన ఓటర్ సమాచారాన్ని సేకరించి సంబంధిత సూపర్ వైజర్లు ఆఫీసర్ కి ఇవ్వాలన్నారు. ఈ ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ కార్యక్రమం ఈ నెల 22 వ తేదీ వరకు పూర్తి చెయ్యాలన్నారు. ఈ సమావేశంలో సెక్టోరల్ ఆఫీసర్స్, సూపర్ వైజర్స్, బూత్ లెవల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లోకాంగ్రెస్ గెలుపు ఖాయం : కస్తూరి నరేందర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 17/ అక్షరం న్యూస్ : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కస్తూరి నరేందర్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారం లో భాగంగా గగన్ పహాడ్, పద్మశాలిపురం, మైలార్ దేవ్ పల్లి, లో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అవలంభించబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ప్రజలు సైతం కాంగ్రెస్ పార్టీకి మద్దుతు గా నిలుస్తున్నారన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోగులాంబ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జిగా జాతీయ కాంగ్రెస్ కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు



### ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు నా వంతు కృషి చేస్తా...

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్17/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

జోగులాంబ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జిగా నన్ను నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రత్యేక ధన్యవాదములు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు నా వంతు కృషి చేస్తా. జాతీయ కాంగ్రెస్ కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు. అనంతరం జోగులాంబ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జిగా జాతీయ కాంగ్రెస్ కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు ను నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం. ఈ సందర్భంగా పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ జోగులాంబ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జిగా నన్ను నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. నేను ఎక్కడో మారుమూల గ్రామం నుంచి వచ్చి నాకు రాష్ట్రస్థాయిలో పదవులు అందించి,ఇప్పుడు జోగులాంబ ఎన్నికలు ఇంచార్జిగా నియమించినందుకు మరోసారి అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కందాడ రజనీకాంత్‌రెడ్డి జ్ఞాపకార్థం బ్యాడ్మింటన్ పోటీలు




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 17/ అక్షరం న్యూస్ : దివంగత కందాడ రజనీకాంత్ రెడ్డి జ్ఞాపకార్థం బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహించడం సంతోషంగా ఉందని మణికొండ మున్సిపల్ వైస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రజనీకాంత్‌రెడ్డి జ్ఞాపకార్థం బ్యాట్మెంటన్ టోర్నమెంట్ మూడవ సంవత్సరం ఆర్గనైజర్ కందడా శ్రీకాంత్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాట్మెంటన్ టోర్నమెంట్లో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కిరణ్, హుడా కాలనీ అధ్యక్షులు రాజశేఖర్, వెంకటేశ్వరరావు, భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షులు రాజలింగం, ప్రభాకర్ రెడ్డి, దేవరాజ్ నాయుడు, కిషన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మొదటి బహుమతి సుధాకర్, చందు, రెండవ బహుమతి ఆన్సర్, శ్రీధర్ రెడ్డి, మూడవ బహుమతి నర్సింగ్ రావు, శ్రీనివాస్ లు అందుకున్నారు.

# తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి రావాలి : తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 17/ అక్షరం న్యూస్ : రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపు ఖాయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం మల్కారం, బోటిగూడ, రామాంజంపూర్, రామాంజంపూర్ తాండ, సుల్తాన్ పల్లి వివిధ గ్రామాలలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి బీజేపీ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని ఇంటింటికి వివరిస్తూ ఈసారి ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కోరారు. తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో రాష్ట్రము బీజేపీ పార్టీ భారీ మెజార్టీ తో గెలవడం, బీజేపీ కేంద్ర లో జండా ఎగరడం ఖాయమన్నారు. రాజేంద్ర నగర్ నియోజక వర్గం అభివృద్ధి కావాలంటే బీజేపీ పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ బీజేపీ పార్టీ ల పై నిప్పులు చెరిగిన అలంపూర్ బీఅర్ఎస్ యువజన నాయకులు అర్ కిషోర్



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్17/ అక్షరం న్యూస్:-మండల పరిధిలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ బీజేపీ పార్టీ ల పై నిప్పులు చెరిగిన అలంపూర్ బీఅర్ఎస్ యువజన నాయకులు అర్ కిషోర్. శుక్రవారం అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి బలపరిచిన అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ ప్రచారంలో ముందుకు వెళ్తున్నారు. విజయుడు సారు కారు సర్కారు అనే నినాదంతో కార్యకర్తలు ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.



# కాంగ్రెస్ పార్టీ మోసం చేసినా.... నియోజకవర్గ ప్రజలు అండగా ఉన్నారు

### బిజెపి అభ్యర్థి:వడ్డేపల్లిసుభాష్ రెడ్డి

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 17/అక్షరం న్యూస్: కాంగ్రెస్ పార్టీ మోసం చేసి నా నియోజకవర్గ ప్రజలు మాత్రం తనకు అండగా ఉన్నారని బిజెపి అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి అన్నారు శుక్రవారం నియోజ కవర్గంలోని సదాశివ నగర్ మండలంలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని ప్రజలకు వివ రించారు2018లో టికెట్ ఇవ్వకపోగాతాను రెబెల్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తే బుజ్జగిం చి విత్ డ్రా చేయించారని అన్నారు సురేం దర్ గెలుపు కోసం నిరంతరం కృషిచేసి ఆ యనకు భారీ మెజారిటీతో గెలిపిస్తే టి ఆ ర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయాడని అన్నా రు ఈసారి కూడా తనకు అన్యాయంచేస్తూ దొంగ సర్వేలతో మదన్మోహన్ ను టికెట్ కే టాయించి మళ్లీ అన్యాయం చేశారని 20 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన తనకు తీరని అన్యాయంచేస్తే బిజెపిఅక్కున చే ర్చుకొని టికెట్ కేటాయించిందని తెలిపారు 3 నెలలు అమెరికాలో ఉండి18 మందిపిఎ లతో పనిచేసే మదన్మోహన్ గెలిస్తే ఆయన కూడా టిఆర్ఎస్ గూటికే చేరుతారని పేర్కొ న్నారు నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ అనేక రకా ల సేవలు అందించానని ఉచిత వైద్య సేవ లు ఉచిత బస్సు తదితర సౌకర్యాలను క ల్పించినట్లు ఆయన తెలిపారు నియోజ కవర్గ ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి మరో సారి మోసపోవద్దని మోసపోయిన తనకు ఆదరించి ఒక్క అవకాశం కల్పించి భారీ మె జార్టీతో గెలిపించాలని కోరారు ప్రజలకు అందుబాటులో ఉండి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలి పారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి జెపి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తు లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# సేవకు ప్రతి రూపం మంచితనానికి నిలువెత్తు నిదర్శనం కోట కుమార్...

- సమస్య అని వచ్చినవాళ్లు పరిష్కారం అవుతాడు..
- కష్టం అని వచ్చిన వాళ్లకు కనిళ్లు తుడుస్తాడు.
- ప్రముఖ కెకె గ్రూప్స్ చైర్మెన్ కోట కుమార్ జన్మదిన సందర్భంగా పారిశ్రామిక ప్రాంతంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు.



గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 17 అక్షరం న్యూస్

నిరుపేదల పెన్నిధి నిరాశ్రయులకు, ఆకలితో అలమటించే అన్నార్థులకు నిరంతర అండగా నిలుస్తున్న గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత యువకులు ప్రముఖ విద్యావేత్త వ్యాపారవేత్త కెకె గ్రూప్స్ ఛైర్మెన్ కోట కుమార్ జన్మదినం సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో ఖనిలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మాట్లాడుతూ నిరుపేదల ఏదైనా సమస్యల కోసం వస్తె తానే ఒక పరిష్కారం అవుతారని, కష్టం ఉందని వారి దగ్గరికి వస్తె కన్నీళ్లు తుడుస్తారని నిరుపేదలకు నిరంతరం నేను ఉన్నాని భారోసనిస్తాడని పేర్కొన్నారు. పేదలకు సహాయం అందించడంలో కుమార్ ముందు ఉంటారాని సేవకు ప్రతిరూపం అని పేర్కొన్నారు. పేదలకు ఆపద్బాంధవుడు ఎవరు ఆపదలో ఉన్న స్వయంగా వచ్చి పలకరించి, ఆదుకునే మంచి మనసున్న మహారాజు కుమార్ అని నిరంతరం పేద ప్రజల కోసం బాగు కోసం తపించే వ్యక్తిత్వం కలిగిన గొప్ప మానవతావాది అన్నారు. పేదవారికి సేవ చేయటమే ధ్యేయంగా పెట్టుకున్న కుమార్ అన్నీ రంగాల్లో ముందుకు సగాలని పేర్కొన్నారు. అనంతరం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వహకులు మద్దెల దినేష్, చంద్రగిరి శ్రీనాథ్, రేణికుంట్ల నరేంద్ర, అనిల్, ప్రణయ్, హర్ష వెంకటేష్ లు ముందుగా రామగుండం లోని తబితా ఆశ్రమంలో పిల్లలకు ఉదయం అల్పాహారం, పండ్లను పిల్లలకు అందజేయడం జరిగిందన్నారు. సాయింత్రం పిల్లలతో కేక్ కట్ చేయించి అనంతరం అన్నదానం చేయడం జరిగిందన్నారు. తదనంతరం నిరుపేదలకు డయలసిస్ రోగులకు పది మందికి పైగా 25 కిలోల బియ్యం బ్యాగుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఖని లోని బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రధాన కూడళ్ల లో రోడ్ల ఇరువైపులా సేదతిరుతున్న నిరాశ్రయులకు ఆకలితో అలమటించే అన్నర్ధులకు దాదాపు అరవై మందికి పైగా అన్నదానం చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వందలాది మంది రోగులందరికి వివిధ రకాల పండ్ల పంపిణీ చేయడం జరిగిందని, ఈశ్వరకృపా లోని వృద్ధ ఆశ్రమంలో వృద్ధులందరికి పండ్ల పంపిణీ చేయడం జరిగిందని, అతి నిరు పేదలకు కొంతమందికి పదిలక్షల ప్రమాద భీమా పథకం చేయించడం జర్గిందన్నారు.

## సియం కెసిఆర్ సభ ను విజయవంతం చేద్దాం

**అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు**



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్17/అక్షరం న్యూస్:-మండల పరిధిలో సియం కెసిఆర్ సభ ను విజయవంతం చేద్దాం అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు. అయిజ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తూ సమావేశం నిర్వహించారు.అనంతరం

సీఎం కెసిఆర్ అలంపూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ ను విజయవంతం చేయాలని సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు అన్నారు. అనంతరం రాముడు సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 19 నా శాంతి నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం లో ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన జరిగే అలంపూర్ ప్రజా ఆశీర్వాద సభ కు సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, సింగిల్ విండో డైరెక్టర్స్ ,ప్రజలు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు, ప్రజా ప్రతినిధులు వేలాది గా చేరుకోని సభ ను విజయవంతం చేయాలని కోరారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజా ఆశీర్వాద యాత్ర



వెల్గటూర్/జగిత్యాల/అక్షరంన్యూస్:-ఎండ్లపల్లి మండలం పాతగూడూరు, శానబండ గ్రామాల్లో ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామ గ్రామాన మంత్రి కొప్పుల ఈశ్వర్ కు మహిళలు మంగళహారతులు పట్టి బతుకమ్మ, కోలాటాలతో ఘనస్వాగతం పలికారు.గ్రామాల్లో కాలి నడకన వీధివిది తిరుగుతూ గ్రామస్తులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పని తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ వివరించారు. కాంగ్రెస్ నేతలు 50 ఏళ్లుగా మాయ మాటలు చెబుతూ అధికారంలో కొనసాగారు తప్ప..ప్రజలకు ఎలాంటి మేలు చేకూర్చలేదని మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు మాత్రమే ప్రజల ముందుకు వచ్చి అడ్డగోలు హామీలు ఇస్తూ మోస గించడమే వారి లక్ష్యం అన్నారు.ఈ ప్రచారంలోఎంపిపి కూనమళ్ళ లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, మండల పార్టీ అధ్యక్షులు జగన్, మాజీ ఎంపిపి అంజయ్య, పార్టీ నాయకులు పొనుగోటి వెంకటేశ్వర్ రావు, బోయిని మధు, సతీష్, జితేందర్ రావు పాల్గొన్నారు.

## పోచారం శ్రీనివాస్ రెడ్డి విజయం కోసం మైనారిటీల మద్దతు



మద్నూర్ / నవంబర్ 17(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా బాన్సవాడ నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. ఎన్నికల ప్రచారం భాగంగా ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తన తండ్రి గెలుపు కోసం ఊరు ఊర గడప గడప కు ఇంటింకి తిరుగుతు సంక్షేమ పథకాలు , అభివృద్ధి ఫలాలు ప్రజలకు తెలియజేసి ఎన్నికలో భారీ మెజారిటీ రికార్డు కొరకు కార్యకర్తలతో కలిసి ప్రచారం మమ్మరం చేయడం జరుగుతుంది . గురువారం రోజున మస్జిద్ కమిటీ సభ్యులు, మైనారిటీ నాయకులతో కలువడం జరిగింది. మైనారిటీ సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డికి శాలువా పుష్పగుచ్చం అందించడం జరిగింది. మైనారిటీ నాయకులు ఏజాస్, బాబా మాట్లాడుతూ ఎన్నికలో పోచారం శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలువడం ఖాయం అని తెలిపారు. మైనారిటీ ( ముస్లిం ) వర్గస్థులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కు మద్దతు తెలుపుతూ వారి యొక్క విజయం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక ముస్లిం మైనారిటీలకు అన్ని రకాలుగా సహాకారం అందిస్తూ విద్యాలయయలు, కళాశాలలు , ఇమామ్ లకు నెల నెలకు వారికీ జీతా బత్యాలు , ముఖ్యంగా ముస్లింలకు ఉన్నత విద్యా ఉర్దూ కొరకు బాన్సవాడ కేంద్రంలో ఉర్దూ డిగ్రీ కళాశాల మంజూరు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యా అందిస్తున్న ప్రజా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి అని తెలిపారు. బాన్సవాడ పట్టణాన్ని ఒక జిల్లా స్థాయిగా సుందరంగా , ఆహ్లాదకరంగా , తీర్చిదిద్దటం జరిగిందని తెలిపారు. పట్టణంలో ప్రజలకు మంచి వాతావరణం, అబ్బురా పరిచే రెండు పార్కులు చేసి పట్టణ ప్రజల తో పాటు ఆయా మండలాల నుండి కుటుంబికులు పార్కులకు వచ్చి ప్రశాంతమైన వాతావరణం , కుటుంబ సభ్యులు పిల్లల్లతో పార్కులో సేద తీర్చడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రచారం భాగంగా మున్సిపల్ పరిధిలోని అన్ని వాడ వాడలాల్లో ఇంటింకి కి వెళ్లి ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన సంక్షేమ పథకాలు తెలియ జేసీ నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి మళ్ళీ ముఖ్యమంత్రి కేసీర్, రాష్ట్ర నాయకుడిగా పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సవాడ నియోజక వర్గం ప్రజలకు మళ్ళీ సేవాలు అందించే విధంగా విజయంలో భాగస్వామ్యం కావాలని మైనారిటీలు పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. మైనారిటీలు కూడా పూర్తి స్థాయిగా పోచారం శ్రీనివాస్ రెడ్డికి మద్దతు తో పాటు వారి యొక్క విజయం కోసం ప్రచార భాగస్వామ్యంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఏజాస్, హకీం, జిల్లా కోప్షన్ మెంబర్ బాబా, మైనాటీలు , బి. ఆర్. ఎస్. పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి మనుగడ సిఎం కెసిఆర్‌తోనే సాధ్యం

- **సింగరేణి కార్మికుల వారసులకు ఉద్యోగాలు అమలు చేసింది కేసీఆర్. కారు గుర్తుకు ఓటు వేసి దివించండి...**
- **రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్**



గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 17/ అక్షరం న్యూస్

సింగరేణి మనుగడ సిఎం కెసిఆర్ తోనే సాధ్యమని సింగరేణి కార్మికుల వారసులకు ఉద్యోగాలు అమలు చేసింది సిఎం కేసీఆర్ నీ రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆర్జీ 2 తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం లోటి.బి.జి.కె.ఎస్ అధ్యక్షుడు బి.వెంకట్రావు బీ.ఆర్.ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు....

సింగరేణి కార్మికుల సమస్యలను, డిమాండ్లను ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ పరిష్కారం చేస్తూ.. సింగరేణి పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. రామగుండం శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో సింగరేణి కార్మికులకు సంక్షేమం చేకూరుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ గొప్ప ఆలోచనలను దేశ ప్రజలు అభినందిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు ఏనాడు కూడా కార్మికుల పక్షాన ఆలోచన చేయలేదన్నారు. సింగరేణి లో వారసత్వ ఉద్యోగాలను పోగొట్టింది జాతీయ కార్మిక సంఘాలని వాటిని తిరిగి పునరుద్ధరించి కారుణ్య నియమాకాల ద్వారా ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్‌దన్నారు. కార్మికులంతా ఒక తాటిపైకి వచ్చి రామగుండంలో గులాబీ జెండా ఎగిరే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు కవిత కార్మికుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో సీఎం కేసీఆర్ కార్మికుల సంక్షేమం కోసం గొప్ప ఆలోచనలు చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి ని ప్రైవేట్ పరం చేసేందుకు కుట్రలు చేస్తే సిఎం కేసీఆర్ నాయకత్వం అందోళన చేసామన్నారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక సంక్షేమ కోసం నిలబడతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఇష్టం వచ్చినట్టు ఆరోపణలు చేస్తున్నారని.. సంక్షేమ పాలన అందిస్తున్న కెసిఆర్ జోలికి వస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు సింగరేణి కార్మికులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొనే పరిస్థితి ఉండేదని అందరికీ తెలుసన్నారు. జీతం తీసుకుని ఇంటికి వెళ్తుంటే కాంగ్రెస్ పార్టీ గుండాలు దోచుకునేవారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి అవకాశం కావాలంటూ దొంగ మొక్కులతో మన దగ్గరకు వస్తున్నారని.. మీరందరూ కూడా తప్పకుండా తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. సింగరేణి క్వార్టర్లలో కార్మికులు త్రాగునీటితో ఇబ్బందులు పడుతుం డటంతో..ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసి, స్వచ్ఛమైన నీరు వచ్చే విధంగా చేశానని అన్నారు. అదేవిధంగా రామగుండం ప్రజానీకం కోసం మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని, సబ్ రిజిస్ట్రార్ కార్యా లయం, సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానిక యువత ఉపాధి కోసం పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చే రూ.30 కోట్లతో ఐటి పార్క్ కు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏనాడు కూడా కార్మికుల కష్టాలను పట్టించుకోలేదని ఆరోపించారు. అంతేకాకుండా గతంలో కురిసిన భారీ వర్షాలతో వరదల్లో కార్మికులు చిక్కుకుపోగా, తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి వారిని రక్షించానన్నారు. ప్రతి సందర్భంలోనూ కార్మికుల పక్షాన నిలబడి.. వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. కార్మిక లోకానికి ఎల్లప్పుడు వెన్నుదన్నుగా నిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల ప్రచారాలను నమ్మవద్దని.. వాటిని తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో మళ్ళీ బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ని సీఎంగా చేయాలన్నారు. ఆర్జీ 2 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం లో టి.బి.జి.కే ఎస్ ప్రధాన కార్య దర్శి వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య బీ.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు మూల విజయ రెడ్డి కార్పోరేటర్లు సాగంటి శంకర్ బాదె అంజలి మందల కిషన్ రెడ్డి దేవ వేంకటేష్ ఇనుముల సత్యం దేవ వెంకటేష్ ప్రభాకర్ రెడ్డి తాళ్ల రాజయ్య మాదాసు రామమూర్తి దశరథం కరక శ్రీనివాస్ శ్రీనివాస్ మేడి సదయ్య జే.వి.రాజు సంధ్యారెడ్డి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గెలిచే పార్టీ వైపే మానకొండూరు ప్రజలు ఉన్నారు..

- **మానకొండూర్ మండలంలో రోజు రోజుకి ఖాళీ అవుతున్న బీఆర్ఎస్ పార్టీ**
- **చేరికలతో మరింత బలోపేతం అవుతున్న కాంగ్రెస్**
- **ఎక్కడికెళ్లినా రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ**



కరీంనగర్, మానకొండూర్ నవంబర్ 17 (అక్షరం న్యూస్)

మానకొండూర్ నియోజకవర్గం కోటపై కాంగ్రెస్ జెండా ఎగురయడం ఖాయంగా కనిపిస్తుంది. ఆ పార్టీ అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ కు ప్రజల నుండి దక్కుతున్న మద్దతు చూస్తే గెలుపు తథ్యం అనిపిస్తుంది.శుక్రవారం అయిన పార్టీ నాయకులతో మానకొండూర్ మండలం సదాశివాపల్లి, ముంజంపల్లి గట్టుదుద్దెనపల్లి, శంషాబాద్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

### కాంగ్రెస్ ని బలోపేతం చేస్తున్న చేరికలు

ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.శుక్రవారం మానకొండూర్ మండల పరిధిలోని ఊటూరు ఎంపీటీసీ గోపు మమత శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచల ఫోరం మండల అధ్యక్షులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, కనుకుట్ల శృతి మధు ఊటూర్ సింగిల్ విండో డైరెక్టర్ మల్లేష్, వన్నారం గ్రామ వాస్తవ్యులు తాడికల్ సింగిల్ విండో మాజీ చైర్మన్, ప్రస్తుత డైరెక్టర్ పోలాడి హన్మాంత రావు ఇతర బిఅర్ఎస్ నాయకులు మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలనే సంకల్పంతో పార్టీలో చేరడం అభినందనీయమన్నారు.ఇలాంటి చేరికలు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ను గెలిపిస్తే రైతులకు ఒకేసారి రెం డు లక్షల రుణమాఫీ

### ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి: మదన్ మోహన్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 17/అక్షరం న్యూస్: కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అ ధికారంలోకి వచ్చిన వెంటనే ఏక కాలంలో రైతులకు2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎ ల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్మోహన్ అన్నారు శు క్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మండల కేం ద్రంలోని జానకంపల్లి ఖుర్దు కొట్టాల్ లక్ష్మా పూర్,అడ్విలింగాల్ కొక్కొండ, పోసానిపల్లి, మీసానిపల్లి, గండిమాసానిపేట్ గ్రామాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు మం డలంలోని గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ప థకాలను వివరించారు గ్రామాలలో మహిళ లు ఆయనకు బోనాలతో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటు న్న అసైన్డ్ భూముల సమస్యను పరిష్క రించి పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తా నని అన్నారు కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంట నే రైతులకు సమానంగా కౌలు రైతులకు కూడా రైతు భరోసా సౌకర్యాన్ని కల్పిస్తామ ని





అన్నారు వరి పండించే రైతులకు అద నంగా 500 రూపాయల బోనస్ చెల్లిస్తామ ని అన్నారు నిరుద్యోగులందరికీ ఉపాధి ద క్కేలా చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే మెగా డీఎస్సీ నోటి ఫికేషన్ విడుదల చేస్తామని అన్నారుఎల్లా రెడ్డిగడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని రా ష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఎల్లారెడ్డి అ భివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమనీ ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక మేనిఫె స్టోను రూపొందించానని తెలిపారుప్రజ లను కార్యకర్తలను మోసం చేసిన జాజాల సురేందర్ ను నియోజకవర్గ ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని అన్నా రు కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరు ఆప లేరని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనేడిసెంబర్ 4 నుంచి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను అమలు చేస్తామని పేర్కొ న్నారు ప్రచారంలో ఆయన వెంట అడవి లింగాల్ మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి మాజీ జడ్పిటిసిలు షేక్ గయాజుద్దీన్ చిన్న బాలి సామెల్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొ న్నారు.

# ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చాను

- కాంగ్రెస్ తోనే రాష్ట్రంలో మార్పు
- బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటే
- కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్



కరీంనగర్ జిల్లా బ్యూరో,17 నవంబర్ (అక్షరం న్యూస్): ప్రజా సేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చానని, కరీంనగర్ (బొమ్మకల్ ) ప్రాంత బిడ్డగా, ప్రజలకు సేవ చేయాలని, కరీంనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధితో తీర్చిదిద్దాలని మీ ముందుకు వచ్చానని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం గుంటూరు పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు గజమాల, పూల వర్షంతో శీనన్న కు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో స్వాగతించారు. ఎన్నికల ప్రచారాలలో పురమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బీ ఆర్ ఎస్, బీజేపీల మాటలు నమ్మి మోసపోయామని, ఈ సారి ప్రజలు మోసపూరిత హామీలను నమ్మొద్దన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు సంతోషంగా లేరని, కేసిఆర్ ప్రకటించే సంక్షేమ పథకాల మోజులో పడితే మన కష్టాలు మనమే తెచ్చుకున్నట్లవు తుందన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను ఎందుకు తగ్గించ లేదని, నిరు పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఎందుకు ఇవ్వలె దని, యువతకు ఉద్యోగ అవకాశాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న పక్క రాష్ట్రాల్లో 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తుందని, కర్ణాటక రాష్ట్రంలో మ వాళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మ్యానిఫెస్టోను కాపీ కొట్టి మేము 500లకే గ్యాస్ ఇస్తామంటే 400ల కే ఇస్తామని, మేము 4వేల పెన్షన్ ఇస్తామంటే 5వేల పెన్షన్ ఇస్తామని, మేము మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల మహిళలకు ఎ2500 ఇస్తామంటే సౌభాగ్య లక్ష్మి కింద 3వేలు ఇస్తామని చెప్తున్న బీఆర్ఎస్ నాయకులు ఇంత కాలం ఏం చేశారో ప్రజలు ఆలోచించాలన్నారు. పెన్షన్లను సమయానికి అందించని బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే కొత్త పెన్షన్లను ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పద మన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత పెరిగి పోయిందని, ఉన్నత చదువులు చదవి ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు మద్యం దుకాణాలను విచ్చలవిడిగా నిర్వహిస్తూ యువతను మద్యానికి బానిసలు చేస్తూ జీవితాలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో మార్పు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు మండలానికో స్టడీ సెంటర్ లు, డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్కు బాటలు వేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ. బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటేనని అన్నారు. ఈ ఎన్నికలలో నిండు మనసుతో ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ప్రచారంలో మండల అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, సీపీఐ నాయకులు శ్యామల కొమురయ్య, సీనియర్ నాయకులు మొహమ్మద్ జాఫర్, జావిధ్, అమ్ముల శంకర్, తెగ్గెళ్ళ లక్ష్మయ్య, ఎరువ రవి,పిల్లి రమేష్, అకిరెడ్డి నాగరాజు, అకిరెడ్డి అశోక్, జేమిల్,బోనాల హరీష్ యాదవ్,అకిరెడ్డి అనిల్ పటేల్, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఇరుకుల్ల గ్రామం నుండి బుర్ర బాబు గౌడ్ అధ్వర్యంలో సుమారు 100 మంది నాయకులకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం విధులు నిర్వర్తించాలి!



అక్కన్నపేట/సిద్దిపేట నవంబర్ 18 (అక్షరం న్యూస్)

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్కన్నపేట పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ అధికారులను సిబ్బందికి నిర్వహించవలసిన విధులు విధానాల గురించి అవగాహన కల్పించిన పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్. హుస్నాబాద్ సీఐ కిరణ్ అక్కన్నపేట ఎస్ఐ వివేక్ లతో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గురించి, నార్మల్ పోలింగ్ కేంద్రాల గురించి, అడిగి తెలుసుకుని క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి, పట్టిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు.

ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చిన నుండి ఈరోజు వరకు బైండోవర్ కేసుల గురించి, నాందేలబుల్ వారెంట్ ఎగ్జిక్యూటివ్, ప్రైవేట్ గన్ డిపాజిట్, సీజ్ చేసిన డబ్బులు, ఫ్లాగ్ మార్చ్, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ గురించి అడిగి తెలుసుకున్నారు. శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేత మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా,నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించేం దుకు అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల వేల ప్రజల్లో నమ్మకాన్ని దైర్యాన్ని కలిగించడంలో ముఖ్యమైన పాత్రని వహించాలనిఫ్రీ అండ్ ఫేర్ గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలని,ఎన్నికల సందర్భంగా పోలీస్ సిబ్బంది చేయాల్సిన మరియు చేయకూడని విధుల గురించి వివరించారు. ఎన్నికల కోడ్ అమలైనప్పటి నుండి పోలీసుల విధులను గురించి వివరిస్తూ ఎన్నికల షెడ్యూల్లో ప్రకటించినప్పటి నుండి మనమందరము ఎన్నికల కమిషన్ కింద పని చేస్తున్నామని గుర్తించి విధులు నిర్వహించాలని సూచించారు. పోలీసులు శాంతిభద్రతలు కాపాడడం, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు నిర్వహణ క్రమబద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో నమ్మకం కలిగించడంలో ముఖ్యమైన పాత్రని పోలీసులు వహించాల్సి ఉంటుందని,ఎన్నికల ప్రచారం శాంతియుతంగా జరిగేటట్లు హింసాత్మక సంఘటనలు జరగకుండా చూడాల్సిన అనితర బాద్యత పోలీసు శాఖ పై ఉంటుందని,జిల్లాలో ఫ్రీ అండ్ ఫేర్ గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలన్నారు. సరిహద్దు జిల్లాల పోలీసులతో సమన్వయంతో పనిచేయాలని,ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఎన్నికలకు సంభందించి గ్రామాలలో జరిగే ప్రతి విషయం పోలీసులకు తెలిసి ఉండాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీగా చేపట్టాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టి ఏలాంటి చర్యలకు దిగిన సంబంధిత వ్యక్తులపై %వీజజ% వాయిలేషన్ కేసులు నమోదుచేయాలన్నారు.

పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అందరితో మర్యాదగా ప్రవర్తించాలి. ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజు, కౌంటింగ్ తర్వాత చేయవలసిన విధుల గురించి తెలియజేశారు. గ్రామాలలో పట్టణాలలో ఉన్న ఎన్నికల వాతావరణ గురించి ముందుగానే గమనించి ఏదైనా సంఘటనను జరిగే సూచనలు ఉంటే వెంటనే పై అధికారులకు ముందుగానే తెలిజెయాలని,

ఎన్నికల రోజున తన డ్యూటీ పాస్పోర్ట్ ద్వారా ఇవ్వబడిన విధుల్ని సరిగా అర్థం చేసుకుని వాటిని మాత్రమే అనుసరిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా జరిగే ప్రతి సంఘటననూ వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ తీసుకోవాలని తెలిపారు. రాజకీయ నాయకులు నిర్వహించే సభలు, సమావేశాలు ఇంటింటి ప్రచారం పై నిఘా ఉంచాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ప్రతి మండల పరిధిలో 24%శ%7 విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అధికారులు సిబ్బంది తరచుగా వాహనాలు తనిఖీ చేయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ప్రతి అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి సమాచారాన్ని సేకరిస్తూ ఉండాలన్నారు. విపిఓలు తరచుగా గ్రామాలను సందర్శించి, ఎలక్షన్స్ కు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. గత ఎన్నికలలో గొడవలు జరిగిన గ్రామాలలో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గత ఎన్నికలలో కేసులు నమోదైన వారి పైన, మరియు చెడు నడతగల వారిని విడతలవారీగా బైండోవర్ చేయాలన్నారు. ప్రతి విపిఓ గ్రామాలను సందర్శించినప్పుడు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, యువజన సంఘాలతో కలసి వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని గ్రూప్ లలో సమాచారాన్ని పంపించాలన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఏ విధంగా పని చేస్తున్నాయో తనిఖీ చేయాలన్నారు, పనిచేయని సీసీ కెమెరా సీసీ కెమెరాలు వెంటనే రిపేర్ చేయించాలన్నారు. ప్రతి ఎలక్షన్ ఒక కొత్త అనుభవం నేర్పుతుందన్నారు. అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. గొడవలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గ్రామస్తులతో సత్సంబంధాలు ఏర్పరుచుకుని, గ్రామములో ఏచిన్న సంఘటన జరిగినా సమాచారం వచ్చే విధంగా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పెంపొందించుకోవాలన్నారు. పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ గురించి ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. క్రిటికల్, నార్మల్ గ్రామాల గురించి, మరియు ట్రబుల్ మంగర్స్, పాత నేరస్తుల గురించి మరియు గత ఎన్నికలలో నేరాలు చేసిన వ్యక్తుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల సమయంలో గొడవలను సృష్టించే వ్యక్తులను గుర్తించాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని. ముఖ్యంగా ఎన్నికల వేళ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా ఏవరైనా పాల్పడితె వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు ఓటర్లను మభ్యపెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. ఎలక్షన్ అబ్జర్వర్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, పోలీస్ అబ్జర్వర్, మరియు పై అధికారులు ఎలక్షన్ పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం విధులు నిర్వహిం చాలన్నారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు



కరీంనగర్, మానకొండూర్ నవంబర్ 17 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేగురుపల్లి మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆదేశాల మేరకు వేగురుపల్లిలోని తన ఇంటి వద్ద కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశానని ఈ కార్యక్రమంలో గ్రామంలోని సుమారు 200 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు హాజరయ్యారని ఇదే కార్యక్రమంలో గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు పార్టీలో బిఆర్ఎస్ లో చేరారని, ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులైన ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి జీర్ణించుకోలేక తనపై కక్షపూరితంగా తన వద్ద మద్యం ఉన్నదని ఎక్సైజ్ అధికారులకు మరియు స్థానిక పోలీసు అధికారులకు తప్పుడు సమాచారాన్ని అందించాలని అన్నారు. తన వద్ద మద్యం ఉన్న విషయం వాస్తవమేనని ఆ మద్యం తన నాయనమ్మ చనిపోయిన కారణంగా కార్యక్రమం కోసం తెచ్చుకున్నదని అన్నారు. అంతేకాక ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి తనపై అసభ్య పదజాలాలతో మాట్లాడిన ఫోన్ కాల్ రికార్డును వాట్సాప్ గ్రూప్ లో పెట్టి మధు మనోవేదనకు గురి చేస్తూ బెదిరిస్తున్నాడని ఆవేదన చెందారు. గౌరవప్రదమైన ఎంపీపీ హెూదాలో ఉండి పరమ చిల్లర రాజకీయాలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. మరోసారి నిందలు వేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిట్టల మధు, నెల్లి మురళి, ఉండింటి శ్యాంసన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా నుండి కెటిఆర్ సమక్షం లో బీ.ఆర్.ఎస్. లోకి భారీ చేరికలు ...




ములుగు జిల్లా బ్యూరో/ నవంబర్17/అక్షరం న్యూస్:-.....

ములుగు యాదవ సంగము కార్యదర్శి ఏలిమి సంతోష్ యాదవ్ వారి అనుచర బృందం 100 మంది యాదవ సభ్యులు. జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు , రొయ్యూరు సర్పంచ్ సమత ఈశ్వర్ , యాదవ సంగము మండల అద్యక్షుడు అల్లంలా చంటి యాదవ్ , సోషల్ మీడియా ఇంచార్జి అల్లంలా రాజశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో కేటిఆర్ చేతుల మీదుగా గులాబి కండువా తో బి ఆర్ ఎస్ లోకి ఆహ్వానించారు..బడే నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేయాలని కేటీఆర్ సంతోష్ యాదవ్ సూచించారు...ప్రగతి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు లక్ష్మణబాబు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి. ములుగు జిల్లా సీనియర్ కార్యకర్తలు గడ్డామిది భాస్కర్, బుల్లెట్ ఓదెలు, గండికోట వెంకటస్వామి, కాకి పురుషోత్తం , డోలి రమేష్ , మాజీ మండల ఉపాధ్యక్షులు జాడి లక్ష్మణస్వామి , గోపాల్రావు , యాదవ సంగము సభ్యులు 100 మందికి పైగ పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



అక్కన్నపేట/సిద్దిపేట నవంబర్ 18 (అక్షరం న్యూస్)

హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అక్కన్న పేట మండలం కట్కూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భూపతి సుదీష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు టెంట్ రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ ముకుంద రెడ్డి, గొళ్ళెన సదానందం, జిల్లెల్ల బుచ్చి రెడ్డి, భూపతి లింగ రెడ్డి, అన్నారపు దూలయ్య,గౌడ సంఘం మాజీ అధ్యక్షులు కొయ్యడ లచ్చయ్య, గూడ గోపాల్ రెడ్డి, కొలువూరు తిరుపతిరెడ్డి, రాచర్ల రజనీకాంత్, సూరంపల్లి లక్ష్మీ నరసయ్య, జలిక సంపత్, జెట్టి వేను, చుంచు కొమురయ్య ,బొజ్జ కిషన్, సుంచు కళావతి, బొజ్జ వనిత పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేద్దాం

- జిల్లా యువజన నాయకులు కుర్ర కమలాకర్ గౌడ్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) నవంబర్ 17 : మండలం అశ్వరావు పల్లి గ్రామ శివారులో ఉన్న వీరారెడ్డితండా మరియు వెంటాయ పాలెంలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశానుసారం ఈనెల 20వ తేదీన నియోజకవర్గ కేంద్రంలో జరిగే ముఖ్యమంత్రి కేసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలుపించడం కోసం గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా కుర్ర కమలాకర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త కడియం శ్రీహరిని లక్ష మెజారిటీతో గెలుపించడం కోసం అందరూ సమ న్వయంగా, ఎటువంటి విభేదాలు లేకుండా బాధ్యతగా కృషి చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో నీల అగయ్య, అంబటి రాజమౌళి,దాసరి అనిత,నీల భాస్కర్, ఐలోని శ్రీకాంత్,ఐలోని మురళి,పొన్నగటి రామచంద్రు,కన్నారపు యాదగిరి,మండలి సంపత్,గాజుల చిన్న, దాసరి కృష్ణ, కాదరి నవీన్,గుర్రం లక్ష్మీ, గుల్ల రజిత, కోట నర్సవ్వ, కోట రేణుక కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా పాదయాత్రకు తరలిన మాదిగ సంఘాలు



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:–ధర్మపురి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి దళిత బంధు రావడం కోసం, మళ్లీ సిఎంగా కెసిఆర్ అధికారంలోకి రావాలని, ధర్మపురి నియోజకవర్గ నుండి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలవాలనే సంకల్పంతో శుక్రవారం రోజున వెల్గటూర్ మండలంలోని వెల్గటూర్, ఎండపెల్లి ,ధర్మారం, గొల్లపెల్లి మండలాలకు చెందిన మాదిగ కుల సంఘాల నాయకులు మహా పాదయాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగింది, ఇందులో భాగంగా మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ర్యాలీగా రాయపట్నం వరకు వెళ్లి అక్కడినుండి ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వరకు కాలినడకన వెళ్లి కొప్పుల ఈశ్వర్ గెలవాలని ముడుపు కట్టడం జరిగింది. మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుసనపల్లి రవి, రామగిరి మల్లేశం, కుషన పెల్లి రాజేశం, సుంచు మల్లేశం, పేరుక బానేష్, బొల్లి నందయ్య, చొప్పదండి మల్లేశం, దావుల రాకేష్, మండల అధ్యక్షులు ఎనగందుల రవి, కుసనపల్లి రాజేష్, ఆరేపల్లి రవి, రామగిరి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మా నాన్నను గెలిపించండి అభివృద్ధిని చేసి చూపిస్తాడు..

**- పరకాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూతురు సునీత**



నిరుపేదలంటే ప్రాణం.. మంచి మనసున్న మా నాన్న రేవూరి ప్రకాశ్ రెడ్డి కి చెయ్యి గుర్తుకు ఓట్లు వేసి గెలిపిస్తే ప్రభుత్వ పథకాలు అందించి సేవ చేస్తారని కూతురు రేవూరి సునీత ఓటర్లను కోరారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు ఆధ్వర్యంలో పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి కూతురు సునీత, కోడలు హరిత, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రవీందర్ గౌడ్,మత్స్య శాఖ చైర్మన్ బయ్య తిరుపతి తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు యువజన సంఘాలు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు మరో 31 పథకాలను ప్రజలకు వివరిస్తూ నిరుపేదలకు అండ కాంగ్రెస్ జెండా తో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ప్రజలు మంగళ హారతులు, ఇచ్చి నీరాజనాలు పలికారు. పరకాల నియోజకవర్గం లో సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాయ మాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దు అన్నారు. మా నాన్నకు ఓట్లు వేసి గెలిపిస్తే మీ అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తాడని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, గ్రామ అధ్యక్షులు భయ్య కుమారస్వామి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు వెల్దే వెంకటేశ్వర్లు,యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్,మత్స్యశాఖ డైరెక్టర్ గుండెబోయిన శ్యామ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఖాజా,జిన్నా వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షేకపూర్ గ్రామంలో ధూమ్ ధామ్ గా షిండే ప్రచారం



మద్నూర్ / నవంబర్ 17 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం షేకపూర్ గ్రామంలో సర్పంచ్ యం. కె. పటేల్ ఆధ్వర్యంలో బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి హన్మంత్ షిండే ఎన్నికల ప్రచారం ధూమ్ - ధామ్ గా ప్రచారం నిర్వహించడం జరిగింది. గ్రామస్థులు షిండే కు స్వాగతం పలుకుతూ బ్యాండు బాజా తో యువకులు నృత్యాలు చేస్తూ ప్రచారం చేయడం జరిగింది. గ్రామానికి అన్ని రకాలుగా సహాకారాలు అందిస్తూ సంక్షేమ పథకాలు , అభివృద్ధి పనులు చేసిన వివరాలను తెలియ జేశారు. సర్పంచ్ యం. కె. పటేల్ గ్రామస్థులకు నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెల్పించాలని గ్రామస్థులకు కోరడం జరిగింది. గ్రామస్థులు కూడా హన్మంత్ షిండే విజయానికి సహాకారంఅందించడంజరుగుతుందని గ్రామస్థులు తెలిపారు.

## బీసీ అభ్యర్థైన డా. కాళీ ప్రసాద్ ను గెలిపించండి. - మాజీ డిఐజి కృష్ణ ప్రసాద్...



ఆత్మకూరు మండలం లోని నాగయ్య పల్లి, లింగ మడుగు పల్లి, పెద్దపూర్, గ్రామాల్లో ఇంటి ఇంటి ప్రచార నిర్వహించారు. అనంతరం మాజీ డిఐజీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పరకాల బిజెపి అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ ను అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.పరకాల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాళీ ప్రసాద్ మాట్లాడుతూ బీసీ అభ్యర్థి అయిన నన్ను బీసీలంత ఏకమై తనను గెలిపించాలని కోరారు. అందరికీ అందుబాటులో ఉంటూ అన్ని విధాల ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. బి ఆర్ ఎస్, కాంగ్రెస్, జూట మాటలకు మోస పోవద్దని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు. సదానందం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హత్నూర పోలీస్ స్టేషన్ సందర్శించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్...




మెదక్, బ్యూరో, హత్నూర, నవంబర్,17( అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని హత్నూర పోలీస్ స్టేషన్ కు సందర్శించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ దౌల్తాబాద్ చెక్ పోస్ట్ అవుట్ సికిట్స్ తనిఖీ నిర్వసిస్తూ ఎలక్షన్ కొరకు తగు సూచనలు తెలిపిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ పురుషోత్తం జిన్నారం సీఐ వేణు కుమార్ హత్నూర ఎస్సై సుభాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోజువారి దినపత్రికల్లో వచ్చే చెల్లింపు వార్తలపై ప్రత్యేక దృష్టి పెట్టండి...

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ఉదయ్ కుమార్...**




నాగర్ కర్నూల్ నవంబర్ 17(అక్షరం న్యూస్)

ఎంసిఎంసి సెల్ ద్వారా రోజువారి దినపత్రికల్లో వచ్చే చెల్లింపు వార్తలను పక్కాగా గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని జి1లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ......

రోజువారి దినపత్రికల్లో వచ్చే చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటి పై తక్షణమే స్పందించాలని ఆదేశించారు.

అలాగే షాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు.వార్తా పత్రికలు, ఈ–పేపర్లు, టెలివిజన్ ఛానెల్లు, స్థానిక కేబుల్ నెట్వర్క్ లు, సోషల్ మీడియా, మరియు సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో–వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని కలెక్టర్ తెలిపారు.

### సోషల్ మీడియా పోస్టులపై నిఘా..

సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎం సి ఎం సి సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ముస్లిం మైనార్టీ డిక్లరేషన్

**లక్ష్మీదేవి పల్లి మండల లిమ్రా మస్జిద్ వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా విస్తృత ప్రచారం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ నవంబర్.17/ అక్షరం న్యూస్

లక్ష్మీదేవిపల్లి మండలంలోని ప్రశాంతి నగర్ గ్రామ మస్జిదే లిమ్రా మసీదు నిర్వాహక మత పెద్దలను కమిటీ సభ్యులను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ గౌస్, లక్ష్మీదేవి పల్లి మండల మైనార్టీ అధ్యక్షులు అయూబ్ ఖాన్ కలిసి కాంగ్రెస్, సీపీఐ పార్టీలు బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ముస్లిం మైనార్టీ డిక్లరేషన్ అమలు, ఆరు గ్యారెంటీ స్కీములను కమిటీ పెద్దలకు వివరించి చెప్పగా సానుకూలంగా స్పందించిన కమిటీ పెద్దలు కచ్చితంగా కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి కూనంనేని సాంబశివరావు ను గెలిపిస్తామని వాగ్దానం చేశారు ఈ కార్యక్రమంలో రహమత్ , కరీం , మక్బూల్ పాషా, తాషి అహ్మద్ పాషా, నజీర్, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో పోలీసుల రాజ్యం నడుస్తుంది..

- **ప్రజలు హక్కులకోసం ప్రశ్నించే అవకాశం లేదు.**
- **బిఆర్ఎస్ ప్రభుత్వం ఉండేది ఇక 16రోజులే .**
- **రాష్ట్రంలో అధికారం చేపట్టేది కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య ప్రభుత్వమే**
- **పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి**

నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/నవంబర్ 17(అక్షరం న్యూస్)

వచ్చేది ప్రజాస్వామ్య ప్రభుత్వమేనని పీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో దొరల పాలన చర నుండి బయటపడాలని ప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో పోలీసుల రాజు నడుస్తున్నదని బి ఆర్ ఎస్ నాయకులకు పోలీసులు ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం ఉండేది కేవలం 16 రోజులేనని, త్వరలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారని ప్రజల వద్దకు పాలనలో భాగంగా ప్రజా దర్బార నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరిస్తారన్నారు, ప్రస్తుత బీహార్ ఎస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన నుంచి ప్రజలు విముక్తి చేయాలని కోరుతున్నారని, సకల జనుల పోరాటం వల్ల సోనియాగాంధీ గుర్తించి తెలంగాణను ఇచ్చిందని వారన్నారు, తెలంగాణలో స్వేచ్ఛగా బ్రతికే అవకాశం లేకుండా పోయిందని, తిండి ఒకటే సరిపోదని స్వేచ్ఛ స్వాతంత్రాలు కూడా, స్వేచ్ఛగా జీవించే హక్కు ఉండాలని, ప్రస్తుతం ప్రజలు జైల్లో ఉన్నట్లు భావిస్తున్నారని ఈ జైలు నుంచి బయటపడాలని వారు కోరుకుంటున్నా, ప్రస్తుత రాష్ట్రంలో ప్రజల హక్కులను అడిగే అవకాశం లేదని హక్కులను హరించే విధంగా ఉందని ఆయన అన్నారు, తనలో ఇదే విధమైన పరిపాలన ఉంటే తెలంగాణ వచ్చేదాని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్నదని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆచక పాలనకు స్వస్తి పలకనున్నదని, కాంగ్రెస్ రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని, నాగర్ కర్నూల్ లో కూచుకుల్ల రాజేష్ రెడ్డి 50 వేల పైగా మెజార్టీతో ఇస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్లోకి వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్లో చేరుతున్నారని ఎంతో గెలుపు ఖాయం అయిపోయిందని ఆయన అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో విజయశాంతి .మాజీ ఎంపీ మందా జగన్నాథ్ లు చేరడం హర్షణీయం వారికి స్వాగతం పలుకుతున్నట్లు ఆయన తెలిపారు ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ సుమిత్ర.మాజీ. ఎం పి పి బండ పర్వతాలు నాయకులు మనోహర్ రెడ్డి రంగారెడ్డి రంగారెడ్డి నారాయణ గౌడ్ రఘు రాములు శ్రీనివాస్ బహుదూర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## అపోలో ఆసుపత్రి వైద్యులచే 56 మంది పిల్లలకు ఉచిత గుండె పరీక్షలు

- **వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి : డా.జె.వి.ఎల్.శిరీష**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.17 /అక్షరం న్యూస్బీ పిల్లల్లో గుండెకు సంభందించిన వ్యాధులను ముందే గుర్తించి వైద్యం అందించాలనే సంకల్పంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆర్బీ .ఎస్.కె. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రామవరం మాత, శిశు ఆరోగ్య కేంద్రంలోని డి.ఈ. ఐసి సెంటర్ లోఅపోలో ఆసుపత్రికి చెందిన చిన్న పిల్లల గుండె వైద్య నిపుణులతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె.వి.ఎల్.శిరీష ప్రారంభించారు. ఈ శిబిరం లో మొత్తం 56 మంది పిల్లలకు గుండె పరీక్షలు నిర్వహించగా ఇందులో 27 మంది పిల్లల్లో గుండె సంభందింత వ్యాధులు ఉన్నట్లు గుర్తించి వారిని అత్యాధునిక వైద్యం కోసం తరలించాలని కోరడం జరిగింది. ఈ శిభిరంలో మాత, శిశు ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డా.కుమార స్వామి ,పిల్లల వైద్య నిపుణులు డా. రాధ మోహన్ ,హెచ్. ఓ.డి , డా. విరాబాబు ఆర్. ఎం.ఓ , డా.పుష్పాలత , జి.జి.హెచ్ ,డా.బాలాజీ , పిఓ. సి.హెచ్ ఐ ,మరియు ఆర్. బి.ఎస్ .కె నాగభూషణం సిహెచ్ ఓ , అపోలో ఆసుపత్రి వైద్య బృందం డా.అమోల్ పిల్లల గుండె వైద్య నిపుణులు, డా.రంగనాథ్ ,డా.సతీష్ పిల్లల వైద్యులు, అభిషేక్ అసిస్టెంట్ మేనేజన్ మరియు ఆర్. బి.ఎస్ .కె సభ్యులు ,డి.ఐ.సి సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు



హనుమకొండ/భీమ దేవరపల్లి/ నవంబర్ 17 (అక్షరం న్యూస్):

హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు జరుగుతున్నాయి. భీమదేవరపల్లి మండలం రాంనగర్, మంగళ పల్లి గ్రామాల నుండి సుమారు 70 మంది గ్రామస్తులు గ్రామ శాఖ అధ్యక్షులు సయ్యద్ బాషా ఆధ్వర్యంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలవడం ఖాయమని హర్షం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో తెలంగాణ ఉద్యమ కళాకారుడు కనకం వెంకట్, భూక్య చంద్రు నాయక్, పారునంది వెంకటయ్య, డప్పు శ్రీను, కనకం అంజి, పెద్దవేని కొమరయ్య, కదిరె బాబు, నూనె కనకయ్య తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ చెప్పే బూటకపు మాటలను నమ్మి మోసపోవద్దు..

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్17/అక్షరం న్యూస్:-మండల పరిధిలోటిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ చెప్పే బూటకపు మాటలను నమ్మి మోసపోవద్దు 2009 లో కొంతమంది దుర్మార్గుల వల్ల వెయ్యి ఓట్లతో ఓడిపోయిన ప్రస్తుత అభ్యర్థి ఆర్ఎస్ ప్రసన్నకుమార్. తుమ్మిళ్ల దగ్గర కావలి కుక్కలా రైతులకు సాగినీరు ఇస్తా అని మాట ఇచ్చావు అని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నా జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అయిజ 30ప్లేస్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బహుజన రాజ్యాధి కార బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం హెలికాప్టర్ లో వచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు స్థానిక బిఎస్పీ నేతలు ఘనంగా స్వాగతం పలికి బీఎస్పీ అభ్యర్థితో కలిసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహిరంగ సభ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ చెప్పే బూటకపు మాటలను నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు. అల్లంపూర్ గడ్డలో పుట్టినా నడిగడ్డలో మొలికెత్తిన విత్తనాలు తిని ఈ స్థాయికి పెరిగా ఆంధ్ర పాలకుల దోపిడి వల్ల నష్టపోయిన సిర్పూర్ గడ్డమీద పోటీ చేస్తున్న. అల్లంపూరు సిర్పూర్ రెండు నియోజకవర్గాలు బహుజన్ సమాజ్ పార్టీకి రెండు కళ్ళు లాంటివి. 2009 లో కొంతమంది దుర్మార్గుల వల్ల వెయ్యి ఓట్లతో ఓడిపోయిన ప్రస్తుత అభ్యర్థి ఆర్ఎస్ ప్రసన్నకుమార్. తుమ్మిళ్ల దగ్గర కావలి కుక్కలా రైతులకు సాగినీరు ఇస్తా అని మాట ఇచ్చావు. గుంటనక్కల మారి ప్రజల జీవితాల్లో మన్ను పోశాడు. జూలకల్లు,మల్లమ్మ కుంట రిజర్వాయర్ల సంగతి ఏంటి కేసీఆర్ ఆర్డీఎస్ పనులకు మరమ్మతులు లేవు. చేసిన మరమ్మత్తుల్లో కూడా భారీ కుంభకోణం చేసిన ఘనత మీది. కుళ్ళు కుతంత్రాలు కలిగిన తెలంగాణ ప్రభుత్వం.తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం పది సంవత్సరాల నుండి రాజ్యమేలుతుంది. దోపిడి గుర్రైంది. వాళ్ల ఫామ్ హౌస్ లో డబ్బులు దాచుకున్నారు. రైతులు పంట ఏ విధంగా మార్పిడి చేస్తారో. ఈరోజు కల్వకుంట్ల కుటుంబాన్ని మార్చాలి.కెసిఆర్ రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి హెలికాప్టర్లో తిరుగుతూ భూములను ఎలా దండుకోవాలి చర్చించుకుంటారు. ఫామ్ హౌస్ లో ఎలా నిర్మించుకోవాలని భూములను చూస్తారు. మేము హెలికాప్టర్లో తిరుగుతుంటే. ప్రభుత్వ భూములను భూస్వాముల దగ్గర గల భూములను పేదలకు ఎలా పంచాలో చూసేందుకు హెలికాప్టర్ నుండి సర్వే చేస్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగలకు నవంబర్ 11వ తేదీ మాదిగలకు క్షమాపణ చెప్తున్నా. రిజర్వేషన్ ఇస్తా అంటున్నావు ఇప్పుడు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మాదిగలకు ఏం చేశావు ఆయన డిమాండ్ చేశారు. కావున ఈసారి బీఎస్పీ అలంపూర్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రసన్న కుమార్ ను పెద్ద మెజార్టీతో గెలిపిస్తారని మమ్మల్ని ఆశీర్వదిస్తారని వేడుకుంటున్నాను ఆయన అన్నారు. అనంతరం బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ అయిజ బహుజన రాజాధికార సభలో ఆలంపూర్ బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న కుమార్ రాష్ట్రంలో గడీల పాలల్లో కేసీఆర్ మరో గడీల పాలన అలంపూర్ లో చల్లా వెంకట్రామిరెడ్డి 2004 నుండి 2009 వరకు ఈ నియోజకవర్గాన్ని చల్లా వెంకట్రామిరెడ్డి చేతగాని పాలనతో ఆర్డీఎస్ ని బ్రస్ట్ పట్టించారు.బిఎస్పి కి అధికారం ఇస్తే 100 రోజులలో తుమ్మెళ్ళ రిజర్వాయర్ నుండి మల్లమ్మ కుంట రిజర్వాయర్ పూర్తి చేసి నల్లరేగడు నేలను సస్యశ్యామలం చేస్తాం అని ఆయన తెలిపారు.

ఈ సభకు భారీఎత్తున హాజరైన పార్టీ నాయకులు, మరియు ప్రజలు, యువకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వొడితల ప్రణవ్ గెలుపు తథ్యం

### ఇంటింటి ప్రచారంలో యెముల పుష్పలత..



కరీంనగర్/ హుజురాబాద్ /నవంబర్ 17 (అక్షరం న్యూస్)

హుజురాబాద్ నియోజకవర్గం లోని ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతుంది హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా 13వ వార్డు ఇందిరా నగర్ కాలనీలో గడప గడపకు వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ... వొడితల ప్రణవ్ గెలుపు తథ్యం అని అన్నారు. సేవ చేయాలని దృక్పథంతో వచ్చిన నాయకుడు వొడితల ప్రణవ్ అని పేర్కొన్నారు. ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే నాయకుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాకు ఉన్నందుకు ఎంతో సంతోషమని, కచ్చితంగా పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. గడపగడప ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరిని కలిసి 6 గ్యారంటీల పథకాలను వివరించి, రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేసిందో తెలియజేశారు. ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకుర్తి లో పైసల ప్రలోభాలు చెల్లవు

### ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఛైర్మన్ డా.ఎన్ సుధాకర్ రావు



కొడకండ్ల, నవంబర్17(అక్షరం న్యూస్):

పాలకుర్తి నియోజక వర్గంలో పైసల ప్రలోభాలు చెల్లవని ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ఛైర్మన్ మాజీ డా.ఎన్ సుధాకర్ రావు అన్నారు.శుక్రవారం రోజున ఆయన సమక్షంలో కొడకండ్ల మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల ఉపేందర్, ఏడునుతుల గ్రామానికి చెందిన చెన్నబోయిన మల్లేష్,పాకాల గ్రామానికి చెందిన జిలుకర దేవేందర్,జనార్దన్ రెడ్డి,పోరెడ్డి రాంరెడ్డిలు బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరామని, దయాకర్ రావు గెలుపుకు ప్రతీ ఒక్కరం నడుం బిగించాలని అన్నారు.అనంతరం ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ఛైర్మన్ డా.ఎన్ సుధాకర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు పక్కా అని,ఆయన గెలుపు ను అడ్డుకోవడం ఎవరితరం కాదని,ఆయన గెలుపు నల్లేరు మీద నడకే అని అన్నారు. కొడకండ్ల మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కప్ 2023 ముగింపు వేడుకలో మెరువనున్న పాప్ స్టార్ దువా లిపా..!

నవంబర్17(అక్షరం న్యూస్):



ఐసీసీ ప్రపంచ కప్ 2023 మెగా టోర్నీ ముగింపు దశకు చేరుకుంది. ఆదివారం జరనున్న ఫైనల్ కోసం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం సిద్ధమవుతోంది. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లో ఆస్ట్రేలియా విజయం సాధించి.. ఫైనల్ కు దూసుకెళ్లింది. దీంతో భారత్–ఆస్ట్రేలియా మధ్య టైటిల్ పోరు జరుగనుంది. అయితే ఫైనల్ మ్యాచ్ కు సంబంధించి ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. బీసీసీఐ ముగింపు వేడుక నిర్వహణపై ఎటువంటి సమాచారం ఇవ్వనప్పటికీ.. వరల్డ్ ఫేమస్ సింగర్ 'దువా లిపా' ప్రత్యేక ప్రదర్శన ఉంటుందని సమాచారం. దువా %ఖజుఖీూ% ఛాంపియన్స్ లీగ్‌తో సహా కొన్ని ఇతర క్రీడా కార్యక్రమాలలో ప్రదర్శన ఇచ్చింది. యూకేకి చెందిన ఈ లేడీ సింగర్ కు వరల్డ్ వైడ్ గా కోట్లలో అభిమానులు ఉన్నారు. తన ఆటపాటతో కోట్లలో అభిమానులను సంపాదించుకుంది. ఆమె ఇటీవల పాడిన 'హౌడిని ట్రాక్' రికార్డు స్థాయిలో వ్యూస్ సాధించి.. గ్లోబల్ చార్ట్ బస్టర్ గా నిలిచింది. కేవలం ఐదు రోజుల్లోనే 27 మిలియన్ల వ్యూస్ సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే.. దువా లిపా ముగింపు వేడుకల్లో ప్రదర్శన ఇస్తున్నట్లు వరల్డ్ కప్ కు అధికారిక బ్రాడ్ కాస్టర్ గా ఉన్న స్టార్ స్పోర్ట్స్ కూడా తెలిపింది. ఆమె ఆటపాటతో ఈ వరల్డ్ కప్ అద్భుతంగా ముగియనుందని స్టార్ స్పోర్ట్స్ చెప్పుకొచ్చింది. ప్రపంచ కప్ 2023 సెమీ–ఫైనలిస్ట్‌లతో పరస్పర చర్యలో.. దువా లిపాను శుభ్?మాన్ గిల్, కేఎల్ రాహుల్, కేన్ విలియమ్సన్ మొదలైన క్రికెటర్లు కొన్ని ప్రశ్నలు అడిగారు. ఇంటరాక్షన్ సమయంలో.. మీరు ఏ పాటను ప్రదర్శిస్తారని గిల్ అడిగాడు. చూడాలి మరీ ఫైనల్ లో దువా ప్రదర్శన ఇస్తుందో లేదో%ా%. ఇదిలా ఉంటే.. ఫైనల్ లో భారత వైమానిక దళం వైమానిక ప్రదర్శన చేస్తుందని ఇప్పటికే తెలిపింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు సూర్య కిరణ్ ఏరోబాటిక్ టీమ్ పది నిమిషాల పాటు ప్రజలను ఆకట్టుకుంటుందని గుజరాత్ డిఫెన్స్ పీఆర్వో ప్రకటించారు.

# ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిధిగా రానున్న ప్రధాని మోదీ.!







నవంబర్17(అక్షరం న్యూస్):

అహ్మదాబాద్‌లో జరగనున్న వన్డే క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్నట్టు తెలుస్తోంది. మొదటి సెమీఫైనల్‌లో న్యూజిలాండ్‌పై విజయం సాధించి భారత్, రెండో సెమీఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై విజయం సాధించి ఆస్ట్రేలియా వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌కు చేరుకున్నాయి. ఈ రెండు జట్లు వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా అమీతుమీ తేల్చుకోనున్నాయి. నవంబర్ 19న 2023 వన్డే క్రికెట్ వరల్డ్‌కప్ ఫైనల్‌లో భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగబోతోంది. 1 లక్షా 32 వేల మంది ప్రేక్షకుల మధ్య భారత్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ నేరుగా తిలకించేందుకు ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులు కూడా హాజరుకానున్నారు. ఇప్పటికే టీమిండియా అహ్మదాబాద్‌కు చేరుకుంది. నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్ కోసం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ వరల్డ్‌కప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని టీమ్ ఇండియా తన ఫైనల్ మ్యాచ్‌లోనూ దిగ్విజయంగా నిలవాలని కోట్లాది మంది అభిమానులు కోరుకుంటున్నారు. 2011 వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌కు సోనియాతో పాటు రాహుల్ గాంధీ కూడా వస్తారని సమాచారం. అహ్మదాబాద్‌లో నరేంద్ర మోదీ స్టేడియం రూపుదిద్దుకున్న తర్వాత స్టేడియం కెపాసిటీని అమాంతం పెంచేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంను ఆవిష్కరించారు. ఈ స్టేడియంకు మొత్తం 21 ఎంట్రీ గేట్లు ఉన్నాయి. 2006లో ఈ స్టేడియంలో మార్పులు చేయడం మొదలుపెట్టారు. ఈ స్టేడియంలో మొత్తం మూడు పిచ్‌లను ఫైనల్ మ్యాచ్ కోసం తయారు చేశారు. స్టేడియంలో పిచ్ స్లోగా ఉంటుంది. నవంబర్ 19న జరిగే ఫైనల్ మ్యాచ్‌కి ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సాధారణంగానే క్రికెట్‌కు పెద్ద అభిమానిగా ఉన్నారు మోదీ. నాలుగోసారి భారత్ వరల్డ్‌కప్ ఫైనల్ స్టేజ్‌కు చేరింది. దీంతో మోదీ నేరుగా మ్యాచ్‌ను వీక్షించేందుకు అహ్మదాబాద్ రానున్నట్టు సమాచారం. సెమీ ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై కోహ్లీ, షమీలను మోదీ కొనియాడారు. చివరిసారిగా ఇండియా–ఆస్ట్రేలియా జరిగిన బోర్డర్–గవాస్కర్ నాలుగవ టెస్ట్ మ్యాచ్‌కు మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇండియా, ఆస్ట్రేలియా మధ్య జరిగిన టెస్ట్ మ్యాచ్ మొదటి రోజు ఆటను ప్రధాని మోదీ వీక్షించారు. ఇక మళ్లీ నవంబర్ 19న ఇండియా–ఆస్ట్రేలియా మధ్య జరగనున్న వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌ను మోదీ ప్రత్యక్షంగా తిలకించనున్నారు .

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609